ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 06, సెప్టెంబర్ 2026 16 పేజీలు






16వ పేజీలో...

# నవంబర్‌లోగా రీసర్వే పూర్తి చేయాలి

**కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రీసర్వే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి ఐడీఓసీ క్యాంప్



2వ పేజీలో...

# ఖమ్మంలో కదంతొక్కిన.. బీఆర్ఎస్ యువత

**పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎంపీ నామ**

ఖమ్మంలో పోరెత్తిన బీఆర్ఎస్ యువత పోరు బాట

పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో జరిగిన బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ

సమాజంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

రైతుల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలు వేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది.

యువత, విద్యార్థి లోకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అబద్ధపు మాటలు చెప్పి, అలవికాని హామీలు, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కేసీఆర్‌ని ఓడించలేమని భావించి, ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీని కూడా తెలంగాణకు తీసుకొచ్చి ఆయనతో సైతం చెప్పించి



# 1000 రోజుల పాలన.. హామీలన్నీ గాలికే!

జీవో 79 రద్దు చేయాలి.. యువత భవిష్యత్తుతో చెలగాటం వద్దు

ఉద్యోగ క్యాలెండర్ ఏది? మెగా నోటిఫికేషన్లు ఎక్కడ?

పాఠశాలల మూసివేత ఆపాలి..

విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల పోరుబాట

**భద్రాచలం, సెప్టెంబర్ 5(ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల నాయకులు ఆరోపించారు. జీవో 79ను వెంటనే రద్దు చేయాలి విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును దెబ్బతీసేలా ఉన్న జీవో నంబర్ 79ను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆపాలివిలీనం, రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే చర్యలను విరమించుకోవాలని కోరారు.

## వెలుగు బాటకు దారులు చూపే
# ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

శ్రమకు దక్కిన ఫలితం

బాధ్యతను పెంచిన అవార్డులు

సర్వేపల్లి ఆశయాలే ఆదర్శమన్న ఉపాధ్యాయులు

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేసే కృషి ఎనలేనిది. విద్యార్థుల్లో అజ్ఞానాన్ని తొలగించి వెలుగును ప్రసాదించే విజ్ఞాన దీపికలు గురువులు. అంధకారాన్ని తొలగించి విజ్ఞాన కాంతులను వెలిగించే ఉపాధ్యాయులు భావిభారత పౌరులను తీర్చిదిద్దటంలో నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యారంగం అనే పరిశ్రమలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్ది దేశానికి అందిస్తున్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి వెనక ఉపాధ్యాయుడు ఉన్నారనేది ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కింది తరగతి ఉద్యోగి నుంచి ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్య నిర్వాహక వర్గంలో పనిచేసే ఉద్యోగుల వెనక ఉపాధ్యాయుడి పాత్ర ఏ మేరకు ఉందో ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది. అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో, మహేశ్వర అని అన్నారు.




2వ పేజీలో...

గురువులను పూజిస్తూనే సత్ప్రవర్తనతో మెలుగుతూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తూ గురువులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో స్థిరపడ్డ విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు. వెలుగు దారులు చూపుతున్న గురువులను నిరంతరం కొలుస్తూ వారు చేసిన సూచనలను పాటిస్తూ ముందుకు సాగుతున్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

ఈనెల 10న ఉద్యోగులసభకు ఖమ్మం నుంచి పెద్దఎత్తున తరలిరావాలి

లక్ష మంది ఉద్యోగులతో సభ

టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు

16వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్

# ఆయిల్‌పామ్ రైతులకు నీటి కుంటలు.. యాంత్రీకరణ పరికరాలపై రాయితీ

**జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధుసూదన్**

**ఖమ్మం వ్యవసాయం సెప్టెంబర్ 5:(ప్రభాతవార్త)**

2026-27 వార్షిక ప్రణాళికలో భాగంగా జిల్లాలో



2వ పేజీలో...

ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు నీటి కుంటలు, యాంత్రీకరణ పరికరాల ఏర్పాటుకు రాయితీ కల్పిస్తున్నట్లు

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి. మధుసూదన్ తెలిపారు. ఆయిల్‌పామ్ రైతులకు నీటి కుంటలు, కట్టర్, వైర్‌మెష్, మోటరైజ్డ్ చిసెల్, పోర్టబుల్ లాడర్/పోల్స్, చాఫ్ కట్టర్/ష్రెడర్ లకు రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 1)కట్టర్ (గెలలు కోసే పరికరం) : 50 అడుగులు పొడవు సాగే టెలిస్కోపిక్ హార్వెస్టింగ్ పోల్ ను రైతులు నేరుగా కొనుగోలు చేసి బిల్లులు సంబందిత ఉద్యాన అధికారి కి సమరిపించినట్లైతే ఒక పరికరానికి రూ. 2500/ లేదా మొత్తం బిల్లులో 50 శాతం రాయితీ ఇవ్వబడును. 2)వైర్‌మెష్ : కొత్తగా నాటబోయే ఆయిల్ పామ్ మొక్కలకు

## ఖమ్మంలో కదం తొక్కిన బీఆర్ఎస్ యువత

### మొదటి పేజీ తరువాయి..

సమాజంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలో జరిగిన కార్యక్రమం లో పువ్వాడ మాట్లాడారు. అదేవిధంగా మధిర అసెంబ్లీ నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వర రావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత, విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లా ఏ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేయలేదని పేర్కొన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల పట్ల వివక్ష చూపారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మూడేళ్ల పాలనలో ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, కానీ ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని మండిపడ్డారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివిస్తే, ఈ రోజు యువతకు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి నెలా మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, 33 నెలలకు రూ.82,500 బకాయి ఉన్నారని, దివ్యాంగులకు రూ.6,000 ఇస్తామని హామీ ఇచ్చి రూ.66,000 బకాయి ఉన్నారని అన్నారు. ఆడపిల్లలకు ఉచిత స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాడు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల గురించి 17వ లోక్‌సభలో మాట్లాడితే పార్లమెంట్‌లో అందరూ ఆశ్చర్య పోయారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని, ప్రస్తుతం ఆ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఇటీవల జెన్ జీ యువత పార్లమెంట్ సాక్షిగా ఉద్యమం చేస్తే కేంద్రం దిగివచ్చిందని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రానున్న రోజుల్లో యువత గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై విమర్శలు చేయడం చాలా బాధగా అనిపిస్తోందన్నారు. స్వాతంత్ర్యం కోసం నాడు గాంధీ చేసిన పోరాటం మాదిరిగా, కాంగ్రెస్ పాలిస్తున్న సమయంలో కేసీఆర్, ఉద్యమకారులు, సకల జనుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. తాను కూడా 15వ లోక్‌సభలో కేసీఆర్‌తో కలిసి పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విషయాన్ని, పార్లమెంట్‌ను స్తంభింపజేసిన సందర్భాన్ని మరోమారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## 1000 రోజుల పాలన.. హామీలన్నీ గాలికే!

### మొదటి పేజీ తరువాయి..

నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎక్క?ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, ఉద్యోగ క్యాలెండర్, రూ.4 వేల నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెగా నోటిఫికేషన్లు విడుదల చేయాలిగ్రూప్1, 2, 3, 4, డీఎస్సీ, గురుకుల తదితర పోస్టుల ఖాళీలను గుర్తించి తక్షణమే నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్.. స్కాలర్‌షిప్‌లు వెంటనే ఇవ్వాలిపెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరిచి, నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్వీ, యువజన విభాగాల ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళనలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రామానికి విస్తరిస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు విద్యార్థి, యువజన విభాగాల పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కీసరి యువరాజు, కొలిపాక శివ, ఎస్కె ఖాదర్, రేపాక రోహిత్, కౌశిక్, మారుతీ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో న్యూ విజన్‌కు ప్రథమ స్థానం

### రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరఫున ఎంపికైన విద్యార్థులు

ఖమ్మం, ప్రభాతవార్త:

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మ కతను పెంపొందించడంతో పాటు వారిలోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఖమ్మం జిల్లా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా





పోటీల్లో నగరంలోని న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సెప్టెంబర్ 2న స్థానిక సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 8 మండలాల నుంచి 38 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. న్యూ విజన్ విద్యా ర్థులు ప్రదర్శించిన "ది లాస్ట్ క్రై ఆఫ్ ది ఓషన్" సైన్స్ డ్రామా విశేషంగా ఆకట్టుకుని ప్రథమ బహుమతిని సాధించింది. ఈ విజయంతో ఈ నెల 25 నుంచి హైదరాబాద్‌లో నిర్వహిం చనున్న రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో న్యూ విజన్ విద్యార్థులు ఖమ్మం జిల్లా తరఫున పాల్గొననున్నారు. డ్రామాలో అక్షయ శ్రీ (10వ తరగతి), తన్వీర్, హిఫ్జా, ఝాన్సీ, గోవర్ధన్ (8వ తరగతి), క్షేత్ర, తాన్వి (7వ తరగతి), అమ్మార్ (6వ తరగతి) విద్యార్థులు పాల్గొన్నారు. గైడ్ టీచర్లుగా పాఠశాల సైన్స్ ఉపాధ్యా యులు జి. ఉష, డి. సబిత, భవాని, జనార్దన్, స్రవంతి, సునీత వ్యవహరించారు. జిల్లాస్థాయిలో 38 పాఠశాలలు పాల్గొన్న పోటీల్లో న్యూ విజన్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణమని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్ అన్నారు. విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. అబాద్ అలీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నవంబర్‌లోగా రీసర్వే పూర్తి చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

కార్యాలయం నుంచి ఎస్‌డీసీ (ఎల్ఏ), ఇరిగేషన్, సంబంధిత సెక్షన్ అధికారులు, సర్వే యర్లతో నిర్వహించిన జూ మ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు సర్వే, రీసర్వే పనులను మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 12 సర్వే బృందాలతో పాటు 21 రోవర్స్ అందుబాటులో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేట్, లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 11 మండలాల్లో సర్వే కొనసాగుతుండగా, మరో 10 మండ లాల్లో ఇంకా ప్రారంభం కాలేదని పేర్కొన్న కలెక్టర్.. ఆయా మండ లాల్లో తక్షణమే గ్రామసభలు నిర్వహించి సర్వే ప్రారంభించాలని ఆదేశిం చారు. ప్రతి మండలంలో కనీసం ఇద్దరు నుంచి ముగ్గురు సర్వేయర్లను ఏర్పాటు చేసి ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది నవంబర్‌లోగా 21 మండలాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి కావాలని, ఈ నెల 12లోపు సర్వే ప్రణాళికను తనకు అందజేయాలని ఆదేశించారు. పాల్వంచలోని తొమ్మిది సర్వే నంబర్లలో నాలుగు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని కూడా ప్రత్యేక సర్వేయర్‌ను ఏర్పాటు చేసి వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## బోన్ క్యాన్సర్ యువకుడికి కేటీఆర్ భరోసా

**త్వరలోనే ఇంటికి వస్తా... ధైర్యంగా ఉండు..**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర చొరవతో బాధితుడికి కేటీఆర్ వీడియోకాల్**

పెనుబల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

ఆ గొంతులో భయం ఉంది... బాధ ఉంది... అయినా ఒక చిన్న ఆశ ఉంది. పెనుబల్లి మం డలం రామచంద్రావుబంజర్ గ్రామంలో ఓ ఇంట్లో ఇప్పుడు విషాదం అలుముకునేలా ఉంది. ఆ ఇంటి కొడుకు బోన్ క్యాన్సర్ (బోన్ మ్యారో) తో ఎముకలు కొరికే బాధతో నరకయాతన అనుభవిస్తున్నాడు. చేతిలో చిల్లిగవ్వ లేదు...అయినా హైదరాబాద్లో ఎంఎనీ కార్పోరేట్ ఆసుపత్రిలో లక్షలు ఖర్చుచేసి ఏం చేయాలో తెలియక ఆ తల్లిదండ్రుల కళ్లలో చివరకు కన్నీరే మిగిలింది. కన్న కొడుకిని 20 రోజుల క్రితం ఇంటికి తీసుకువచ్చి అపురూపంగా చూసుకుంటు న్నారు. చివరకు ఆ కుటుంబం కన్న కొడుకు కోసం పడుతున్న ఆవేదన స్థానిక నాయకుల ద్వారా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దృష్టికి వెళ్లింది. అంతే మనసున్న నాయకుడు సండ్ర వెంకటవీరయ్య తక్షణం రామచంద్రావు బంజర్లోని బోన్ క్యాన్సర్ బాధిత యువకుడు బన్నె మణికంఠ యాదవ్ ఇంటికి చేరుకున్నారు. బాధను విన్నారు... తక్షణమే బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు యువకుడి పరిస్థితిని వివరించి వీడియోకాల్ చేశారు. యువకుడితో కేటీఆర్ వీడియోకాల్ సం భాషణ.... బోన్ క్యాన్సర్‌తో బాధపడు తున్న యువకుడికి కేటీఆర్ వీడియోకాల్లో



కొండంత భరోసా కల్పించారు. తమ్మి ధైర్యంగా ఉండు... ఎక్కడ ట్రీట్మెంట్ చేయించుకు న్నావు... నీకు ఎంత ఖర్చయినా పార్టీ నుంచి బరాయి స్తాం... ధైర్యంగా ఉండు... నీకు, కుటుంబానికి అటు వీరన్న... ఇటు నేను అండగా ఉంటాం... ఏం కావాలో చెప్పు... భయపడకు... నువ్వు ధైర్యం గా ఉండాలి అంతే అంటూ ఆప్యాయంగా మాట్లా డారు. నీకు ఏమైనా కావాలా... అని అడగ్గా సర్ నేను మిమ్మల్ని ఒక్కసారి చూడాలి...నేరుగా మీతో మాట్లాడాలి అన్న మాటకు తప్పకుండా తమ్మీ... త్వరలోనే మీ ఇంటికి వస్తాను...అప్పటివరకు ధైర్యంగా ఉండాలి అంటూ మణికంఠ యాదవ్ కు భరోసా ఇచ్చారు. భావోద్వేగానికి గురైన మణికంఠ చెమర్చిన కళ్లతో సంతోషం వ్యక్తం చేశాడు.

## ఆయిల్‌పామ్ రైతులకు నీటి కుంటలు, యాంత్రీకరణ పరికరాలపై రాయితీ

### మొదటి పేజీ తరువాయి..

22 గేజ్ జి.ఐ. వైరు తో చేసిన జాలి ని కనుక తొడిగినట్లైతే పందికొక్కులు, ఎలుకలు, ముళ్ళ పందులు, అడివి పందులు వాటి నుండి రక్షణ పొందడానికి వైర్ మేష్ జాలి ని ఉపయోగిస్తారు. రైతులు నేరుగా కొనుగోలు చేసి బిల్లులు సంబందిత ఉద్యాన అధికారి కి సమర్పించినట్లైతే ఒక ఎకరానికి రూ.20,000/ రాయితీ ఇవ్వబడును. 3)మోటరైజ్డ్ చిసెల్ (గెలలు కోసే మోటారు యంత్రం): ఎత్తైన ఆయిల్ పామ్ తోటలలో గెలలు కోయడానికి మోటారు తో నడిచే యంత్రాలకు (20 అడుగులు !! 15 అడుగులు), బిల్లులో 50!! లేదా రూ.15,000/ రాయితీ ఇవ్వబడును. 4) అల్లుమినియమ్ పోర్టబుల్ లాడర్ (నిచ్చెన) : ఎత్తైన ఆయిల్ పామ్ తోటలలో చెట్లు ఎక్కడానికి సాగే నిచ్చెన (21 అడుగులు !! 30 అడుగులు), బిల్లులో 50 శాతం లేదా రూ.5,000/ రాయితీ ఇవ్వబడును. 5)చాఫ్ కట్టర్ (శ్రేడ్డర్): ఆయిల్ పామ్ మట్టలు, ఇతర వ్యర్థాలను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించడానికి వాడే యంత్రం. బిల్లులో 50 శాతం లేదా రూ.50,000/ రాయితీ ఇవ్వ బడును. ఆయిల్‌పామ్ సాగులో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గించి, యాంత్రీకరణను ప్రోత్సహించడంతో పాటు పంట నిర్వహణను సులభతరం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హత కలిగిన ఆయిల్‌పామ్ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటల్లో నీటి లభ్యతను మెరుగుపరచేందుకు, వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటకు వినియోగించుకునే విధంగా నీటి కుంటల ఏర్పాటుకు రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. నీటి కుంట వెడల్పు అడుగు భాగం లో 14 14 మీ., మధ్య భాగంలో లోతు 20 20 మీ., పై భాగంలో 21 21 మీ., ఉండి. లోతు 3.50 మీ. ఉండాలి నీటి కుంటలు మరియు యాంత్రీకరణ పరికరాల కోసం ఆసక్తి ఉన్న రైతులు తమ డివిజన్ ఉద్యాన అధికారి, ఉద్యాన విస్తరణ అధికారి లేదా వ్యవసాయ అధికారిని సంప్రదించి, అవసరమైన దరఖాస్తు పత్రాలను సమర్పించాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి. మధుసూదన్ కోరారు. ఉద్యాన అధికారుల వివరాలు :(1) కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల రైతులు పాలేరు ఉద్యాన అధికారి పి.అపర్ణ, ఫోన్ నెంబర్ 8977714104. 2) ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండల రైతులు మధిర డివిజన్ ఉద్యాన అధికారి ఎ.విష్ణు, ఫోన్ నెంబర్ 8977714113. 3) వైరా, కొణిజర్ల, కామేపల్లి, సింగరేణి, ఏనుకూరు మండలం రైతులు వైరా డివిజన్ అధికారి ఎ.వేణు, ఫోన్ నెంబర్ 8977714105. 4) ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలం రైతులు ఉద్యాన అధికారి జి.నగేష్, ఫోన్ నెంబర్ 8977714103.5) సత్తుపల్లి, వేంసూర్ మండల రైతులు సత్తుపల్లి ఉద్యాన అధికారి కుమారి జి.శ్రావణి, ఫోన్ నెంబర్ 8977714114.

## వెలుగు బాటకు దారులు చూపే ఉపాధ్యాయులు

### మొదటి పేజీ తరువాయి..

ఈ నేపథ్యంలోనే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటారు. ప్రథమ ఉపరాష్ట్రపతి, ద్వితీయ రాష్ట్రపతి గా పనిచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని 1962 నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు అందించిన విద్య ను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుం టున్నారు. బెనారస్, ఆంధ్ర, కలకత్తా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్గా పనిచేశారు. ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచారు సర్వే పల్లి రాధాకృష్ణన్. ఒక రాజనీతి తత్వవేత్తగా, మంచి ఉపాధ్యాయుడుగా పేరు ప్రఖ్యాతలు గడించారు. విద్యార్థులు అంతా కలిసి అడిగిన సంద ర్భంలో తన పుట్టినరోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని సర్వేపల్లి సూచించారు.

ఈ క్రమంలోనే సెప్టెంబర్ 5న 1962 నుంచి భారత దేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటూ ఆయన సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ విద్యా వ్యవస్థను పటిష్టపరుస్తూ నేటి గురువులు ముందుకు సాగుతున్నారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ప్రతి పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి పాఠశాల స్థాయిలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

# జిల్లా స్థాయి నాగేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.

**ఏన్కూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని.. ఉపాధ్యాయ వేడుకలు సందర్భంగా గురుపూజోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం భద్రాచలంలోని ఐటీడీఏ గిరిజన భవన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మానోత్స వ కార్యక్రమంలో ఏన్కూరు మండల పరిధిలోని మూలపోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠ శాలలో తెలుగు భాషోపాధ్యాయుడిగా పనిచేస్తున్న డీఎస్. నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ స్థాయి ఉ త్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట అధికారి బి. రాహుల్ ఐఏఎస్.. భద్రాద్రి.. కొ త్తగూడెం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చందన సర్పే.. ఏపీవో డేవిడ్ రాజ్.. ఖమ్మం ఏసీఎంఓ ఎల్. రాములు చేతుల



మీదు గా ఆయన అవార్డును డి ఎస్ నాగేశ్వరరావు స్వీకరించారు. 1994 ఫిబ్రవరి 7వ తేదీన గిరిజన సంక్షేమ శాఖలో మొ దట ఉద్యోగంలో చేరిన నాగేశ్వరరావు బయ్యారం మండలం ఇర్సు లాపురం.. సింగరేణి మండలం రేలకాయలపల్లి.. ఏన్కూరు మండల పరిధిలోని మూలపోచారం గ్రామంలోని ఆశ్రమ గిరిజన పాఠశాలల్లో 32 సంవత్స రాలుగా సేవ లందిస్తున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పదో తరగతిలో నూరుశాతం ఫలితా ల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నారు. విద్యార్థుల్లో విద్యతోపాటు క్రమశిక్షణ.. నైతిక విలువలు.. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారిని భవిష్యత్ భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతృప్తిని స్తోందని నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు తాను బోధించిన సబ్జెక్టుల్లో నూరుశాతం ఫలితాలు సాధిస్తూ ఐటీ డీఏ అధికారులు.. గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల ప్రశంసలు.. సన్మానాలు పొందినట్లు పేర్కొన్నారు. డిఎస్ నాగేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంపై పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు.. ఉపాధ్యాయులు.. వి ద్యా ర్థు లు, త ల్లి ద ం డ్రు లు, సి బ్బ ం ది, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# బాబు దత్తత పేరుతో దోపిడీ.

### . రూ.1.40 లక్షలు కాజేసిన దుండగులు

### ఆరుగురు నిందితుల అరెస్ట్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

నాలుగు నెలల పసిబిడ్డను దత్తతకు ఇస్తామని ఓ మహిళను నమ్మించి రూ.1.40 లక్షలు తీసుకుని మోసానికి పాల్పడిన ఘటన టేకులపల్లి మండలంలో కలకలం రేపింది. దత్తత పేరుతో డబ్బులు వసూలు చేసి బిడ్డను అప్పగించకుండా పరారైన ముఠా వ్యవహారాన్ని టేకులపల్లి పోలీసులు ఛేదించారు. కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బిడ్డను ఇస్తామని నమ్మించి.. సంగారెడ్డి జిల్లాకు చెందిన గౌరీగారి ప్రమీల అనే మహిళకు నాలుగు నెలల బాబును దత్తతకు ఇస్తామని నిందితులు నమ్మబలికారు. ఈ క్రమంలో ఆమె నుంచి రూ.1,40,000 తీసుకున్న అనంతరం బిడ్డను అప్పగించకుండా పరారయ్యారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన ప్రమీల టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులుబాధితురాలి ఫిర్యాదుపై టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. దర్యాప్తులో లభించిన ఆధారాల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. వాహన



తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులుఈ క్రమంలో సెప్టెంబర్ 5న బొమ్మనపల్లి గ్రామ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో పోలీసులను చూసి కొందరు వ్యక్తులు భయాందోళనకు గురవుతున్న విషయాన్ని ఎస్సై తిరుపతి గమనించారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా దత్తత పేరుతో మోసానికి సంబంధించిన వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. రూ.1.40 లక్షలు, బైకులు, ఫోన్లు స్వాధీనంనిందితుల నుంచి మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ.1,40,000 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. దత్తత పేరుతో మోసాలకు చెక్ పెట్టాలిడీఎస్పీ వెంకన్న బాబు మాట్లాడుతూ.. దత్తత పేరుతో అమాయకులను నమ్మించి డబ్బులు వసూలు చేసే మోసాలకు ప్రజలు గురికావద్దని సూచించినట్లు సమాచారం. పిల్లల దత్తత విషయంలో మధ్యవర్తులను నమ్మకుండా, చట్టబద్ధమైన అధికారిక విధానాన్ని మాత్రమే అనుసరించాలని ఆయన సూచించారు. సీఐ



సత్యనారాయణ మాట్లాడుతూ.. దత్తత పేరుతో డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యవహారాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ.. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పకడ్బందీగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. వాహన తనిఖీల సమయంలో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. పోలీసులకు అభినందనలుదత్తత పేరుతో జరిగిన మోసాన్ని ఛేదించి నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ వెంకన్న బాబు అభినందించారు. సమాజంలో ఇలాంటి మోసాలు జరగకుండా ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని పోలీసు అధికారులు సూచించారు. ప్రజలకు ముఖ్యమైన హెచ్చరిబిడ్డను దత్తత ఇస్తామని ఎవరైనా సంప్రదించినప్పుడు ముందుగా వారి వివరాలు, చట్టబద్ధతను నిర్ధారించుకోవాలి. కేవలం మాటలను నమ్మి నగదు చెల్లించడం, మధ్యవర్తుల ద్వారా దత్తత ప్రక్రియ చేపట్టడం ప్రమాదకరం. పిల్లల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఉంది

# శ్రీచైతన్యలో ఉపాధ్యాయ దినోత్సవం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:**

మండలంలోని గుట్టమల్లారంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్స వ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాధాకృష్ణన్ సేవలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి, ఇంచార్జీలు స్వరూపరాణి, నస్రిన్, వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మణుగూరులో శివ హత్య కేసులో మరో నలుగురు అరెస్ట్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:**

మణుగూరులో సంచలనం సృష్టించిన సింహాద్రి శివకుమార్ అలియాస్ శివ హత్య కేసులో పరారీలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఈ హత్య కేసులో మొత్తం 27 మంది నిందితులలో ఇదివరకే 23 మందిని అరెస్ట్ చేయగా, శనివారం మిగిలిన నలుగురు నిందితులైన శివరాత్రి సాంబశివరావు, పూనెం నాగేంద్రబాబు, చాతబోలు ఏసు, వల్లపు మల్లికార్జున్ లను అదుపులోకి తీసుకున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇటీవల నేతాజీ గ్రౌండ్‌లో జరిగిన ఈ హత్య కేసుకు సంబంధించి నిందితుల నుంచి ఒక మోటార్ సైకిల్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి అనంతరం నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# వృద్ధాశ్రమానికి వితరణ



**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త**

స్థానిక "అమ్మ సేవా సదనానికి" ఆంధ్రప్రదేశ్‌కి చెందిన కూరం ప్రసాద్ గ్యాస్‌స్టౌ తో పాటు కొన్ని స్టీల్ గిన్నెలకు వితరణగా అందించారు. ఈయన జీలుగుమిల్లి ప్రభుత్వ వైద్యశాలలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఈ వృద్ధాశ్రమం ఎందరో అభాగ్యులకు వారి జీవితచరమాంకంలో మనశ్శాంతితో జీవించే విశేషసేవలందిస్తున్నదని కొనియాడారు. ఈ మానవత్వానికి వెలకట్టలేమని., దివంగత వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ స్థాపించిన ఈ దేవాలయం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆమె భౌతికంగా మన మధ్యన లేకున్నా సమాజం ఎన్నటికీ మరచిపోదన్నారు. ఐతే ఇంతటి మహోన్నత ఆశయంతో పనిచేస్తున్న ఈ పవిత్ర ప్రాంగణంలో కొన్ని మౌలిక వసతుల కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చినందున., మదర్‌థెరిస్సా వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం నాడు తాను కొన్ని వస్తువులను అందించానని చెప్పారు. ఇదే విధంగా ఎప్పుడు ఏది అవసరమైనా తనవంతు సాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవా ర్త**

ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అధ్యక్షతన వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారిని శనివారం శనివారం సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయులు నువ్వుల రామకృష్ణ, భౌతిక ఉపాధ్యాయుడు జడ్పీహెచ్ఎస్ పేరుపల్లి, ఏ అప్పారావు బయో సైన్స్ జడ్పీహెచ్ఎస్ మాణిక్యారం, సిహెచ్ కనకరాజు స్కూల్ అసిస్టెంట్ సోషల్, జడ్పీహెచ్ఎస్ బాజుమల్లాయిగూడెం ఏ జయ రమణి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఎం. బాల్ సింగ్ ఎస్జిటి ఏహెచ్ఎస్ ఉసిరికాయలపల్లి జి అచ్చమ్మ ఎంపిపిఎస్ రంగురాళ్ల బోడు, మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్యామ్లాల్, వి మంగీలాల్, బి మంగీలాల్, ఏ వీర్య, ఎం రాములు, మల్లం హరీష్ , పిఎస్ కారేపల్లి ప్రధానోపాధ్యాయులు కొండం రమేష్, లావుడియా లక్ష్మణ్ ఎల్ లక్ష్మణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్పిలు మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలి గుండెపోటుతో మృతి.

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:**



మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి రాగం సత్యం గ్రామంలో పని చేస్తుండగా ఒక్క సారిగా గుండె నొప్పితో కుప్పకూలిపోయాడు. కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ స్థానిక ఆర్ఎంపీ కి, ఎంపీడీవో ముత్యాలరావు, ఏపీఓ కు సమాచారం అందించారు. ఆర్ఎంపీ ప్రథమ చికిత్స అనంతరం అతని ని ఆటోలో భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికే ఆసుపత్రికి చేరుకున్న ఎంపీడీవో ముత్యాలరావు ఏపీఓ సీతారామయ్య, తోటి కూలీ లు సత్యం ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ఎంపీడీఓ, ఏ పీ ఓ ప్రగాఢ సంతాపం తెలిపారు.




# ఆడపడుచులకు అమ్మవారి తాంబూలాలు అందుకోండి

**భారీగా ఏర్పాటు చేస్తున్న శ్రీ ముత్యాలమ్మవారి దేవస్థానం**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 5)

దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరంలో తరతరాలుగా వెలిసియున్న గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా చివరి మంగళవారం ఈనెల 8వ తేదీన దేవాలయానికి వచ్చే ఆడపడుచులకు అమ్మవారి తాంబూలాలు అందించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లను చేస్తుంది ప్రతిఏటా శ్రావణ మాసం చివరి మంగళవారం రోజున శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం తరఫున ఆడపడుచులకు పసుపు కుంకుమ గాజులు, తాంబూలాలు



రవికలబట్ట అమ్మవారి ప్రసాదం అందించడం ఆనవాయితీగా వస్తుంది ఈ క్రమంలో శ్రావణమాసం చివరి మంగళవారం ఈనెల 8వ తేదీన అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ బైరెడ్డి సతీష్ ప్రభాతవార్తకు తెలిపారు అలాగే దేవాలయానికి వచ్చే భక్తులకు భారీగా అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కమిటీ విజ్ఞప్తి చేసింది ప్రతి ఏటా శ్రావణమాసం చివరి మంగళవారం రోజున వేలాది మంది భక్తులు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్నారు అమ్మవారి తాంబూలాలు అందుకునేందుకు భారీ సంఖ్యలో ఆడపడుచులు దుమ్ముగూడెం తరలిరానున్నారు అందుకు తగ్గట్టుగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు

## విద్యా దీవెన కింద విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

దుమ్ముగూడెం: ప్రభాత వార్త (సెప్టెంబర్ 5)



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచలం క్షేత్రం ఆధ్వర్యంలో చిన్న అరుణాచల విద్యాదీవెన ద్వారా ఆ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న 25 మంది విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోటు పుస్తకాలు స్టేషనరీ సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు చిన్న అరుణాచల వ్యవస్థాపక కూడు శివనాగస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ స్టేషనరీ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిన్న అరుణాచల సిబ్బంది సౌజన్యరెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరం రాజేశ్వరమ్మ భౌతిక కాయానికి నివాళులు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 5)



దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు మాతృమూర్తి కొమరం రాజేశ్వరమ్మ(85) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు సీతానగరం గ్రామంలో రాజేశ్వరమ్మ మృతదేహాన్ని పలువురు రాజకీయ పార్టీ నాయకులు ప్రజలు సందర్శించి నివాళులర్పించారు భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ జడ్పిటిసి అన్నెం సత్యాలు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు అలాగే దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు సిపిఎం పార్టీ నాయకులు నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆ కుటుంబానికి తమ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు

## ఉపాధ్యాయులకు సన్మానం

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 5)



దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీలో నున్న ఉపాధ్యాయులను గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ ఆదివారం సన్మానించారు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొనిఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం పౌలూరిపేట గుర్రాలబైలు పి. నారాయణరావుపేట కే. నారాయణరావుపేట పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ అధ్యక్షతన శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు సమాజాన్ని మార్చగల శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు పునాది తరగతి గదిలోనే పడుతుందని అన్నారు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన తెలిపారు ఆదివాసీ నాయకుడుముర్రం వీరభద్రం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో విలువైనవని అన్నారుఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని పాఠశాల ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు దొర వరలక్ష్మి ౖ లక్ష్మి ౖ కళ్యాణి లక్ష్మి ౖనారాయణ పోదయ్య లక్ష్మి ౖపతి కోటేశ్వరరావు, శ్రీనివాస్ దుర్గ వీరయ్య మల్లయ్య ఉప సర్పంచ్ నూప రాధ వార్డు మెంబర్ కల్లూరి ముగ్గరాజు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలను గ్రామపంచాయతీ తరఫున గౌరవించడం జరిగింది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**బహుముఖ ప్రజ్ఞాశాలులకు పురస్కారాలు**

**విద్యార్థుల భవిష్యత్తుకు మరింతగా కృషి చేయాలి: ఎం ఈ ఓ బెక్కంటి**

భద్రాచలం, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో బహుముఖ ప్రజ్ఞాశాలులైన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యాబోధనతో పాటు సామాజిక సేవలో అంకితభావంతో పనిచేస్తూ బలహీన, బడుగు వర్గాల విద్యార్థులకు ఆశాజ్యోతిగా నిలిచిన వారిని ఎంపిక చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులతో పాటు శాలువాలు కప్పి, పూలగుచ్ఛాలు, మెమెంటోలు, మెడల్స్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పురస్కారం పొందిన ఉపాధ్యాయులు మరింత కష్టపడి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని కోరారు. మండల ప్రోగ్రామ్ కన్వీనర్ రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ అంకితభావంతో సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కాంప్లెక్స్ ఉపాధ్యాయులు జాన్సన్ మాట్లాడుతూ గుణాత్మక విద్యను పెంపొందించే ఉపాధ్యాయులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. బీవీ రత్నకుమారి, కే. పుష్ప, పి. నాగమణి, బి. జయబాబు, ఎస్ఎన్వీ అరుణకుమారి, ఎస్. శ్రీదేవి, జి. తిరుమలకుమారిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్‌కుమార్, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి టి. రామకృష్ణ, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలం క్రైమ్, సెప్టెంబర్ 5(ప్రభాతవార్త):

భద్రాచలం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఐటీడీఏ పరిధిలో నూతన సబ్‌స్టేషన్‌కు సంబంధించి కొత్త టవర్ లైన్ ఏర్పాటు పనులు చేపడుతున్న నేపథ్యంలో సెప్టెంబర్ 6న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయం లంబాడి కాలనీ, సీఎం గెస్ట్‌హౌస్, కస్తూరిబా స్కూల్ అండ్ హాస్టల్, వైటీసీ ట్రైనింగ్ సెంటర్, నర్సింగ్ హాస్టల్, ఆదర్శనగర్ కాలనీ, సుందరయ్యనగర్ కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం కారణంగా వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ శాఖ చేపడుతున్న పనులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## యోగా గురువు వెంకటాచారికి ఘన సన్మానం

**ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి చేస్తున్న సేవలకు గుర్తింపు**

భద్రాచలం క్రైమ్, సెప్టెంబర్ 5(ప్రభాతవార్త)

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని కమ్మ సత్రంలో శనివారం యోగా గురువు వెంకటాచారిని యోగా సాధకులు ఘనంగా సన్మానించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం, ప్రజల శ్రేయస్సు కోసం వెంకటాచారి చేస్తున్న సేవలు, యోగా ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న



తీరును గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సాధకులు వెంకటాచారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కమ్మ సేవా సమితి సభ్యులు బి. రామారావు, ఎం. వీరయ్య, యోగా ఆర్గనైజర్లు విష్ణుమూర్తి, కె.వి. రామారావుతో పాటు పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు.

# సెమీకోర్ ల్యాబ్స్‌కు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5, ప్రభాత వార్త:**

స్థానిక స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక సెమీకోర్ ల్యాబ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రతిభ కనబరచి ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు . అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతు భారతదేశంలో రెండు కేంద్రాలలో సేవలందిస్తున్న సెమీకోర్ ల్యాబ్స్‌లో తమ విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్వాల్‌కామ్, ఒన్‌ప్లస్ వంటి దిగ్గజ సంస్థలకు సెమీకండక్టర్, సర్క్యూట్ డిజైన్ వంటి ఆధునిక టెక్నాలజీలతో పాటు సాఫ్ట్‌వేర్ సేవలను అందించే సంస్థలో తమ విద్యార్థులు ఎంబడెడ్ ఇంజనీర్, ఎడ్జ్ ఎ.ఐ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు సాధించటం తమ



కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల నుండి 4.5 లక్షల వరకు వార్షిక వేతనంగా అందుతుందని తెలిపారు. శిక్షణాకాలం అనంతరం విద్యార్థుల ప్రతిభను అనుసరించి వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. క్యాంపస్ ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం అర్హత సాధించిన ఆరుగురు విద్యార్థులను సంస్థ ఎంపిక చేసిందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ మరియు ప్లేస్‌మెంట్ శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. 253 మంది విద్యార్థులు పాల్గొనగా ఆన్‌లైన్ అసెస్మెంట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ ద్వారా చివరకు ఆరుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమీకోర్ ల్యాబ్స్ సీనియర్ హెచ్.ఆర్. పి. నరేంద్రతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## గురువే మార్గదర్శి

### ప్రియదర్శిని కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5, ప్రభాత వార్త:**




ప్రియదర్శిని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయ సామర్థ్యం, పరిపాలనా నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన స్వయం పాలన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను స్వీకరించడం ద్వారా బోధనతో పాటు బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వం, సమయపాలన వంటి విలువలను ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం లభించిందని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. బత్తుల గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ , వివిధ విభాగాల అధ్యాపక విభాగాధిపతులు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎన్. జయమ్మ, బీసీఏ ఇన్చార్జ్ జి హరికృష్ణ, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, ఆర్ఎన్ ప్రసాద్, కల్చరల్ ఇంచార్జ్, ఫిజికల్ డైరెక్టర్ విల్సన్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5 ప్రభాత వార్త:**

సర్వజ్ఞ పాఠశాలలో "ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ డైరెక్టర్ కె. నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. అక్షర జ్ఞానంతో పాటు నైతిక విలువలను, క్రమశిక్షణను బోధించే గురువులను గౌరవించడం మనందరి బాధ్యత అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్టెమ్‌స్పార్క్‌రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో గురుపూజోత్సవం

**ఖమ్మం సెప్టెంబర్ 5 ప్రభాత వార్త:**



స్థానిక శ్రీనగర్ రెజొనెన్స్ స్కూల్‌లో ప్రముఖ తత్వవేత్త, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డేని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తించాలనీ ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని ఆయన ఈ సంధర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. డైరెక్టర్ కొండా కృష్ణవేణి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర నిబ్బంది పాల్గోన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాల బోధన

### స్మార్ట్ కిడ్జ్ లో ఉత్సాహంగా స్వయంపాలన

**ఖమ్మం సెప్టెంబర్ 5 ప్రభాత వార్త :**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవంను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించడం ప్రత్యేకతను సంతరించుకుంది. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకోవడానికి స్వయంపాలన దినోత్సవం నిర్వహించామన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలే

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ధ్వజం..**

**ఖమ్మం పేవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ వరకు బీఆర్ఎస్ పార్టీ నిరసన ర్యాలీ..**

**నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు.**

**ప్రభాత వార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 5**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను దగా చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా



బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు యువత, విద్యార్థి లోకం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గడిచిన మూడు సంవత్సరాలుగా వేలాది కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీలు పెండింగ్‌లోనే ఉన్నాయని, రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. ఇంజనీరింగ్ అడ్మిషన్ల సమయంలో నెల రోజుల్లో చెల్లిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో కనీస వసతులు, నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు కూడా అందడం లేదని మండిపడ్డారు. ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రకటించిన ఖియూత్ డిక్లరేషన్‌ఖి ప్రకారం ప్రతి నెలా రూ. 4,000 చొప్పున మూడేళ్లకు రూ. 1.20 లక్షల నుండి రూ. 1.30 లక్షల వరకు నిరుద్యోగ భృతి బాకీ పడ్డారని తెలిపారు. 100 రోజుల్లో జాబ్ క్యాలెండర్, ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లు మాత్రమేనని, మిగిలిన నియామకాలన్నీ కేసీఆర్ హయాంలో ప్రక్రియ పూర్తయినవేనని స్పష్టం చేశారు. యువత, విద్యార్థుల డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికి ధన్యవాదములు తెలియజేసారు. కార్యక్రమంలో నాయకులు ఆర్జెసి. కృష్ణ,పగడాల నాగరాజు,భీరెడ్డి నాగచంద్ర రెడ్డి,బచ్చు విజయ్ కుమార్,కర్నాటి కృష్ణ,మక్బుల్,పార్టీ ముఖ్య నాయకులు మరియు యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం శ్రమించిన మహోన్నత నేత జగ్జీవన్ రామ్

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ బీసీఎం రోడ్డులో దండోరా శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని ఆయన మనుమడు, ఏఐసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ అన్షుల్ అవిజిత్ శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఉప ముఖ్యమంత్రి టి.రాజయ్య, మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పేద ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**అన్షుల్ అవిజిత్‌కు ఘన సన్మానం**

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పాల్వంచ వచ్చిన ఏఐసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ అన్షుల్ అవిజిత్‌ను కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాల్వ భాస్కర్‌రావు, బానోత్ బాలు నాయక్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, మహిపతి రామలింగం, వై.వెంకటేశ్వర్లు, కొండం వెంకన్నగౌడ్, ధర్మసోత్ ఉపేందర్, షేక్ గద్దర్ బాషా, కొండూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సింగరేణి క్రీడాకారులకు కమిటీల్లో అవకాశం కల్పించాలి

## మూడు విభాగాల్లో క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

## బీఎంఎస్

**రుద్రంపూర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



కోల్ ఇండియా, పబ్లిక్ సెక్టార్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన సింగరేణి క్రీడాకారులకు డబ్ల్యూపిఎస్, జిఏ కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ చె. వెంకటరమణకు సంఘం నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. క్రీడల్లో అనుభవం, ప్రతిభ, సామర్థం ఉన్న క్రీడాకారులను గుర్తించి, ఎలాంటి ట్రేడ్ యూనియన్, రాజకీయ ప్రమేయం లేకుండా వారి అర్హతల ఆధారంగా కోఆర్డినేటర్, జనరల్ కెప్టెన్, ఈవెంట్ కెప్టెన్ వంటి బాధ్యతలు అప్పగించాలని కోరారు. దీనివల్ల సంస్థ క్రీడా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉద్యోగుల్లో క్రీడలపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. అలాగే కొత్తగూడెంలోని అనలిటికల్ ల్యాబొరేటరీ, సివిల్ డిపార్ట్‌మెంట్, ఎంవీటీసీ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి ఆయా కార్యాలయాల వద్ద నాణ్యమైన, పరిశుభ్రమైన క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని మరో వినతిపత్రంలో కోరారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ నాయకులు జీఎం ను కోరారు. ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవికుమార్, కార్యదర్శి కాసర్ల మోహన్తో పాటు నాగేశ్వరరావు, రాంబాబు, సింగరి శ్రీనివాస్‌రావు, నర్సింగరావు, బి. నాగేశ్వర్‌రావు, ఫనిభట్ల ఆత్రేయ, కె. ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

## - సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్



**ములకలపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఆదివాసీ యువతి, నర్సు ఊకె శిరీష మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షి ంచాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ములకలపల్లి సంయుక్త మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మండలంలోని చవిటిగూడెం గ్రామంలో శిరీష కుటుంబాన్ని పార్టీ నాయకులు పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే సేవలో ఉన్న నర్సు శిరీషను కోల్పోవడం తీవ్ర విషాదకరమన్నారు. ఘటనపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఎలాంటి పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. నేరం రుజువైతే నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శిరీష పేరుతో ప్రత్యేక మహిళా భద్రతా చట్టాన్ని తీసుకురావాలని వారు కోరారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు కల్లూరి కిషోర్, మడకం విజయ, కోర్సా ఆదిలక్షి ్మ, మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, ప్రగతిశీల రైతు, యువజన, పౌర హక్కుల సంఘాల నాయకులు నకిరేకంటి నాగేశ్వరరావు, బండారు నాగేంద్రబాబు, ఎర్రగొర్ల రామారావు, పద్దం లక్ష ్మణరావు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఘనంగా టీచర్స్ డే

**రుద్రంపూర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

చుంచుపల్లి మండలం ధన్‌బాద్ గ్రామపంచాయతీ పరిధిలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల గొప్పతనాన్ని వివరిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని, కృతజ్ఞతను విద్యార్థులు చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, మానవతా విలువలను నేర్పించడంలో ఉపాధ్యాయులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించి, విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ జయ బాలన్, బ్రదర్ విల్‌ఫెడ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# త్రివేణి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**లక్షి ్మదేవిపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త మరియు ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి. జగదీష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి. జగదీష్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సందేశం ఇచ్చారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సి.ఆర్.ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురువుల సేవలకు ఘన సత్కారం

## 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సన్మానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**



విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన 50 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులను షాల్, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులు నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఎమ్మెల్యే సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభ, సమస్యలను నిశితంగా గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మాట్లాడుతూ.. విద్యార్థులకు సరైన దిశానిర్దేశం అందిస్తే సమాజం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలో విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ జిల్లా విద్యా ప్రగతి నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఆర్డీఓ మధు, ఏసీ మాధవరావు, ఏఎంఓ మాధవరావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, డిఎస్ఓ సంపత్‌కుమార్, జీసీడిఓ జానకితో పాటు మాజీ డిఈఓ, ప్రస్తుత సీఈఓ నాగలక్షి ్మ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, నగర ఉపమేయర్ సిరిపురపు, ఏఎంసీ చైర్మన్ లాల్‌సింగ్ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, డిఈఓ కార్యాలయ సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో హామీలన్నీ గాలికే...

**ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.**

**.నాగులవంచలో వంటావార్పుతో నిరసన..**

**.కెసిఆర్ పై వ్యక్తిగత దూషణలు మానుకోవాలి..**

**.టిఆర్ఎస్ యువత సమర భేరి లో నామా, లింగాల ధ్వజం**

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 5

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హామీలన్నీ గాలికి వదిలేసారని మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు తెలిపారు ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నిరుద్యోగ యువతతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం నాగులవంచ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు అనంతరం వంకాయలపాటి సత్యనారాయణ నివాసం వద్ద ఏర్పాటు చేసిన షేక్ రహమతుల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజుల పాలన పూర్తయినా వాటిని సక్రమంగా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, దివ్యాంగులకు రూ.6,000, విద్యార్థినులకు స్కూటీలు, రైతులు, రైతు కూలీలు, ఆటో కార్మికులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు ఆరు లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని కమల్ రాజు



ప్రశ్నించారు. ఉద్యోగాలు లేక విద్యావంతులైన యువత తీవ్ర నిరాశలో ఉందని, ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, వారికి ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను ఇకనైనా యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి రాజీవ్ యువ వికాసం పేరుతో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని కమల్ రాజు ఆరోపించారు. ఈ పథకం కోసం రూ.600 కోట్ల బడ్జెట్ కేటాయించామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు దానిని అమలు చేయలేదని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో విఫలమై, మరోవైపు స్వయం ఉపాధి కల్పించే పథకాలను కూడా అమలు చేయకుండా నిరుద్యోగ యువత ఆశలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపిస్తూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కింద రూ.11,300 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులతో పాటు కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీ కూడా ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని కమల్ రాజు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడే విధానాన్ని మానుకోవాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని, దివ్యాంగులకు రూ.6,000 అందిస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీలను కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు రైతులకు ఇచ్చిన హామీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని కమల్ రాజు అన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ వంటి అంశాల్లో గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కూడా మోసం చేసిందని విమర్శించారు. అవసరమైన సమయంలో రైతులకు యూరియా కూడా సక్రమంగా అందించడం లేదని ఆరోపించారు మొత్తం 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించి ప్రజలను మోసం చేసిందని కమల్ రాజు ధ్వజమెత్తారు. యువత, మహిళలు, దివ్యాంగులు, విద్యార్థులు, రైతులు, రైతు కూలీలు, ఆటో కార్మికులు సహా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలు కాని వాగ్దానాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలతో చర్చలు నిర్వహిస్తూ, సోషల్ మీడియా ద్వారా కూడా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అమలు కాని హామీలపై ప్రజలకు విస్తృతంగా వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మండల నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ వంకాయలపాటి సత్యనారాయణ, యువజన నాయకులు జావీద్, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకటేష్, మీరా సాహెబ్.. వివిధ గ్రామాల సర్పంచులు చాపల మడుగు వీరబాబు, కోడూరి పరిశుద్ధ రావు, ఉప సర్పంచులు, యువకులు పాల్గొన్నారు




## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 5



మండల కేంద్రంలో గల వైన్ షాప్ పర్మిట్ రూములో అనుమానాస్పద స్థితిలో దుర్గారావు అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం దుర్గారావు అనే వ్యక్తి కొంత కాలంగా చింతకానిలో నివాసం ఉంటూ భిక్షాటన చేసుకుంటే జీవనం సాగిస్తున్నాడని ఇదే క్రమంలో రైల్వే స్టేషన్ ,బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఉంటూ మద్యానికి బానిస అయినట్లు ఆయన తెలిపారు శనివారం వైన్ షాప్ ఫర్మిట్ రూంలో దుర్గారావు మృతి చెందడంతో మద్యం కోసం వచ్చిన చూసి పోలీసులకు అందించడంతో సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దుర్గారావుమద్యం మత్తులో మృతి చెందాడా..? ఇతర అనారోగ్య కారణాలతో మృతి చెందాడా..?అనేది పోస్టుమార్టం నివేదిక అనంతరం స్పష్టం అవుతుందని ఎస్ఐ తెలిపారు ఈ ఘటనపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సిపిఎం మండల కార్యదర్శిగా ఉపేందర్.

.. చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 5...



సిపిఎం పార్టీ చింతకాని మండల కార్యదర్శిగా దేశబోయిన ఉపేందర్ ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు ఇప్పటి వరకు మండల కార్యదర్శిగా కొదమూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు రాచబంటి రాము అనారోగ్యం గురికావడంతో నూతన కార్యదర్శి నీ ఎన్నుకున్నారు చింతకాని గ్రామానికి చెందిన దేశబోయిన ఉపేందర్ ను మండల కార్యదర్శిగా మండల కమిటీ ప్రకటించారు ఉపేందర్ మండల కార్యదర్శి ప్రకటన పట్ల మండలంలో ఉన్న పలువురు హార్షం వ్యక్తం చేశారు

## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

తల్లాడ సెప్టెంబర్ 5 :ప్రభాతవార్త

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని శనివారం ప్రాథమిక



పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ కటి కి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని దారిని ప్రతి ఒక్కరు చేసుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు సందర్భంగా ఉపాధ్యాయుల ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యశోద ఎర్రి నరసింహారావు మేడి సీతారాములు పూనాటి పిచ్చయ్య బెల్లంకొండ అంజయ్య భూక్య అంజయ్య డి సీతారామయ్య డి శ్రీనివాసరావు మేడి బలరాం తదితరులు పాల్గొన్నారు

# జ్ఞానాన్ని పంచటమే ఒక గొప్ప సేవ

చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 5:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగులవంచ శ్రీ గ్లోబల్ హై స్కూల్ పాఠశాలలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ /డైరెక్టర్ ఇనుకుల్లా దివాకర్ రెడ్డి ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు



ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను, విద్యారంగానికి చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, ఆత్మవిశ్వాసం వంటి సద్గుణాలను పెంపొందిస్తూ సమాజానికి మంచి పౌరులను అందిస్తారని తెలిపారు గురువుల మార్గదర్శకత్వం విద్యార్థుల జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవం, అభిమానాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు ఇనుకుల్లా సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వాహిని రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావు, వైస్ ప్రిన్సిపల్ చాపలమడుగు తిరుపతి రావు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు

తల్లాడ సెప్టెంబర్ 5:ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మల్లవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కే వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ నుండి అవార్డు అందుకున్నారు శనివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి మల్లారం పాఠశాలలో విద్యాభివృద్ధికి తోటి సహచర ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తుండగా వెంకటేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ నుండి సన్మానం ప్రశంస పత్రం అందుకున్నారు సందర్భంగా సహచర మిత్రులు మల్లవరం గ్రామస్తులు వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు రైతు వేదిక లో ఉపాధ్యాయులకు సన్మానం తల్లాడ రైతు వేదికలో ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా 13 మంది ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు సందర్భంగా మూడు సంఘాల నాయకులు ఉత్తమ ఉపాధ్యాయు లను ఎంపిక చేసుకున్నారు ఎంపిక చేసుకున్న ఉపాధ్యాయులు కొందరిని ఏ ప్రమాణికంగా ఎంపిక చేశా రో అంతుబట్టని ప్రశ్నగా మారింది ప్రభుత్వం సన్మాన



కార్యక్రమానికి 5000 మంజూరు చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వర్లు అద్దంకి గోపాలకృష్ణ శ్రీనివాసరావు సత్తెనపల్లి శివ తదితరులు

# యాష్ టెండర్‌లో 'బిగ్ బాస్'లకు దారేనా..?

స్థానిక కాంట్రాక్టర్లకు చెక్..

భారీ సంస్థలకు రెడ్ కార్పెట్!

కేటీపీఎస్ యాష్ టెండర్‌ను

వెంటనే రద్దు చేసి

ప్రత్యేక టెండర్ పిలవాలి

బీజేపీ జిల్లా నాయకుడు పానిశెట్టి

వెంకటేశ్వర్లు డిమాండ్



పాల్వంచ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: కేటీపీఎస్ యాష్ టెండర్ వ్యవహారం రాజకీయంగా వేడెక్కుతోంది. పదేళ్లుగా యాష్ లిఫ్టింగ్, రవాణా పనులపై ఆధారపడి జీవిస్తున్న స్థానిక కాంట్రాక్టర్లు, లారీ యజమానులు, డ్రైవర్లు, కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా టీజీ జెన్కో భారీ కంప్రెహెన్సివ్ యాష్ టెండర్ తీసుకురావడంపై బీజేపీ జిల్లా నాయకుడు పానిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులకు అవకాశం లేకుండా భారీ సంస్థలకు మాత్రమే అనుకూలంగా ఉండే నిబంధనలను వెంటనే పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. కేటీపీఎస్ తో పాటు కేటీపీపీ, బీటీపీఎస్, వైటీపీఎస్ నాలుగు థర్మల్ పవర్ ప్లాంట్ల యాష్‌ను కలిపి మూడేళ్లకు ఒకే భారీ టెండర్‌గా అప్పగించే విధానం స్థానిక కాంట్రాక్టర్లకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. సంవత్సరానికి సుమారు 1.37 కోట్ల మెట్రిక్ టన్నుల యాష్, రూ.92 కోట్ల అంచనా విలువ ఉన్న ఈ టెండర్‌కు రూ.300 కోట్ల వార్షిక టర్నోవర్, రూ.100 కోట్ల నెట్‌వర్త్, కనీసం 100 టిప్పర్లు/హైవాస్, ఒకే ప్లాంట్‌లో 20 లక్షల మెట్రిక్ టన్నుల యాష్ నిర్వహించిన అనుభవం వంటి భారీ అర్హతలు పెట్టడం ద్వారా చిన్న, మధ్య తరహా కాంట్రాక్టర్లకు తలుపులు మూసేస్తున్నారని విమర్శించారు.

**'కాలుష్యం మాకు.. యాష్ కాంట్రాక్టు వారికి ఎందుకు?**

కేటీపీఎస్ నుంచి వెలువడే బూడిద, పొగ కాలుష్యాన్ని స్థానిక ప్రజలే భరిస్తున్నారని, కానీ ఆ యాష్ ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు మాత్రం స్థానికులకు దక్కని పరిస్థితి ఎందుకని వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. "బూడిదను అమ్ముకునే హక్కు మాత్రం పెద్దల బినామీలకే దక్కేలా టెండర్ నిబంధనలు రూపొందించారా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై టీజీ జెన్కో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**నాలుగు ప్లాంట్లను కలపాల్సిన అవసరమేంటి?**

కేటీపీఎస్ ను మినహాయించి మిగిలిన మూడు ప్లాంట్ల నుంచి వేరు చేసి ప్రత్యేక టెండర్ ఎందుకు పిలవకూడదని ప్రశ్నించారు. అవసరమైతే కేటీపీఎస్ యాష్‌ను పలు లాట్లుగా విభజించి టెండర్లు నిర్వహించాలని సూచించారు. అలా చేస్తే పెద్ద సంస్థలతో పాటు అర్హత కలిగిన స్థానిక కాంట్రాక్టర్లు కూడా పోటీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీ జెన్కో ఆదాయం పెంచుకోవడం, యాష్‌ను సమర్థవంతంగా వినియోగించడాన్ని తాము వ్యతిరేకించడం లేదన్నారు. అయితే స్థానికుల ఉపాధిని హరించేలా టెండర్ నిబంధనలు రూపొందించడం మాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు.

**'స్థానికుల ఉపాధితో చెలగాటమా?'**

టెండర్ నిబంధనల్లో తెలంగాణలోని యూజర్ ఏజెన్సీస్ కు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంటూనే, స్థానికంగా పదేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు పోటీ చేసే అవకాశం లేకుండా చేయడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్టికల్ 14 స్ఫూర్తికి అనుగుణంగా సమానత్వం, పారదర్శకత, న్యాయమైన పోటీ ఉండాలని కోరారు. కేటీపీఎస్ చుట్టూ వేల కుటుంబాల బతుకులు ముడిపడి ఉన్నాయి. కాంట్రాక్టర్లు, వాహన యజమానులు, డ్రైవర్లు, హమాలీలు, కార్మికులు, చిన్న వ్యాపారుల ఉపాధిని పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయం తీసుకుంటే ప్రజల తరఫున న్యాయవరమైన పోరాటానికి వెనుకాడం" అని పానిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

**బీజేపీ ప్రధాన డిమాండ్లు**

కేటీపీఎస్ కు సంబంధించిన కంప్రెహెన్సివ్ యాష్ టెండర్ ను పునఃపరిశీలించాలని, కేటీపీఎస్ ను ప్రత్యేక ప్యాకేజీగా టెండర్ చేయాలని, అవసరమైతే ముల్టిపుల్ లోట్స్ గా విభజించాలని, రూ.300 కోట్ల టర్నోవర్, రూ.100 కోట్ల నెట్‌వర్త్, 100 వాహనాలు, 20 లక్షల ఎంటీ అనుభవం వంటి అర్హతలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంట్రాక్టర్ల అభ్యంతరాలు పరిష్కరించే వరకు టెండర్‌ను ఫైనలైజ్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ ప్రధాన కార్యదర్శి పానుగంటి నరేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గొనె వెంకన్న, యాష్ కాంట్రాక్టర్లు శాంపురి నాగేంద్రబాబు, భట్టు రవి, భట్టు మధు, భట్టు కృష్ణ, మొగిలి కిషోర్, మాలోత్ ప్రశాంత్, శాంపురి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడాలి

**నష్టం కలిగించే శక్తి పాలసీని స్వస్తి చెప్పండి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

రుద్రంపూర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాంకేతిక విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, వ్యవస్థను బలహీనపరిచేలా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు శాపంగా మారే శక్తి పాలసీని రద్దు చేసి, సాంకేతిక రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలోనూ గళమెత్తుతామని, జీవో ఉపసంహరణ వరకు పోరాటాలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్ దాదా, వర్క అజిత్, తోట రాజు, ఖయ్యూమ్, రవికిరణ్, సలిగంటి నవీన్, వాడి కనకరాజు, ముత్యాల వినయ్, జావీద్, కాశి, కొయ్యడ రవి, సృజన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కలెక్టర్

**సత్తుపల్లి సెప్టెంబర్ ప్రభాతవార్త**



ప్రభుత్వ ప్రైవేటు విద్యారంగాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సత్తుపల్లి మండలానికి చెందిన ఏడుగురు గురు పూజోత్సవ దినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన ఖమ్మం కలెక్టరేట్లో శనివారం కలెక్టర్ దివాకర్ టిఎస్, డిఈఒ సదానందం లు ఘనంగా సత్కరించారు. సెప్టెంబరు ఐదవ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకలో సత్తుపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు కె.మోషే(బుగ్గపాడు), బి. పద్మినిరాణి (సహపవధ్యాయిని, బయాలజీ,జడ్. పి. గర్ల్స్,అయ్యగారిపేట), హెచ్.నాగమ్మ (సహపవధ్యాయిని, బయాలజీ, జడ్. పి. గర్ల్స్,అయ్యగారిపేట), ఆర్. చిట్టికుమారి (సాహ పద్యాయిని,బయాలజీ,జడ్. పి.గర్ల్స్, అయ్యగారిపేట), ఏ.రవీంద్రారెడ్డి, (ఎస్. జి. టి.పి.ఎస్.గుడిపాడు), ప్రైవేట్ విద్యా రంగానికి చెందిన మందపాటి ప్రభాకరరెడ్డి(పి.ఆర్. గౌతమ్ స్కూల్) పసుపులేటి. నాగేశ్వరరావు (విశ్వశాంతి విద్యాలయం) అవార్డు పొందిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు పాఠశాలల అభివృద్ధి కోరకు చేసిన కృషికి గాను ఈ అవార్డులు పొందరు. ప్రైవేట్ విద్యారంగానికి చెందిన ప్రభాకరరెడ్డి, నాగేశ్వరరావులు విద్యతో పాటు చేస్తున్న సమాజిక సేవలకు ఈ పురస్కారం లభించింది.

# కేజీబీవీ ప్రత్యేకాధికారిణి శ్రీదేవికి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: కరకగూడెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ప్రత్యేకాధికారిణి ధారావత్ శ్రీదేవికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించింది. కొత్తగూడెం క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శ్రీదేవిని అవార్డుతో ఘనంగా సత్కరించారు. కరకగూడెం కేజీబీవీలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకాధికారిణి శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలు, వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ముఖ్యంగా లా



సెట్‌లో కేజీబీవీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. అలాగే ఎస్ఎస్‌సీ పరీక్షల్లోనూ విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను నమోదు చేశారు. 10వ తరగతిలో 600 మార్కులకు 565 మార్కులు, 12వ తరగతిలో 1000 మార్కులకు 985 మార్కులు సాధించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ప్రత్యేకాధికారిణి, ఉపాధ్యాయుల కృషి కీలకంగా నిలిచింది. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీ పరీక్షలకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు శ్రీదేవిని అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో), విద్యాశాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న ధారావత్ శ్రీదేవికి పలువురు అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తామని శ్రీదేవి తెలిపారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ఉత్తమ రైతు నర్సిరెడ్డికి**

**ప్రత్యేక అభినందనలు**

బూర్గం పహాడ్, ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పినపాక పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.అనంతరం గ్రామానికి చెందిన ఉత్తమ రైతు నర్సిరెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. వ్యవసాయ రంగంలో ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. అదేవిధంగా మొరంపల్లి బంజర ప్రాథమిక పాఠశాలలో కూడా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉత్తమ రైతు నర్సి రెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సర్పంచ్ బొర్రా సుభద్ర,, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి భవాని పాల్గొన్నారు.



## గురువుల మార్గదర్శనంలోనే విద్యార్థుల భవిష్యత్

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

భద్రాచలం, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో శుక్రవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య జాన్ మిల్టన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులను గౌరవించాలని, వారు చూపిన సన్మార్గంలో విద్యార్థులు పయనించాలని సూచించారు. శ్రీరాముడు, ఏకలవ్యుడు, కర్ణుడు వంటి మహనీయులు గురుభక్తికి ఇచ్చిన ప్రాధాన్యతను ఆయన వివరించారు. విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి హవిల, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కన్వీనర్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ సుధాకర్, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు వీరస్వామి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కపిల భారతి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువే భవిష్యత్తుకు దిక్సూచి

### ఉపాధ్యాయుడి ఒక్క మంచి మాట విద్యార్థి జీవితాన్నే మార్చేస్తుంది

### గిరిజన విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దాలి

### ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు.. పవిత్రమైన బాధ్యత

### గిరిజన విద్య బలోపేతానికి 'ఉద్దీపకం-3', 'వారధి' పుస్తకాలు

భద్రాచలం, సెప్టెంబర్ 5(ప్రభాతవార్త):




విద్యార్థి జీవితానికి దిశా నిర్దేశం చేసి విజయ శిఖరాలకు నడిపించే మార్గదర్శి ఉపాధ్యాయుడేనని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఉపాధ్యాయుడు చెప్పే ఒక్క మంచి మాట విద్యార్థి జీవితాన్నే మార్చగలదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు వారి భవిష్యత్తుకు రూపకల్పన చేస్తారని అన్నారు. గిరిజన భవన్‌లో శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో పీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను పీవో తిలకించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు ఎంతో ప్రత్యేకమైనవని రాహుల్ కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థుల కోసం సమయం, శ్రమ వెచ్చిస్తున్నారని అన్నారు. ఒక విద్యార్థిని తీర్చిదిద్దితే ఒక కుటుంబం మారుతుందని.. వంద మందిని తీర్చిదిద్దితే సమాజం మారుతుందని చెప్పారు. వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తే మారుతుందని పేర్కొన్నారు. అందుకే ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని.. బాధ్యత, సేవ, పవిత్ర యజ్ఞమని స్పష్టం చేశారు. గిరిజన విద్య బలోపేతానికి పలు విద్యా సంస్కరణలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రాథమిక విద్యలో పునాది పటిష్టమైతేనే విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తారని అన్నారు. 'ఉద్దీపకం-3', 'వారధి' పుస్తకాల ద్వారా విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను పెంపొందిస్తున్నామని చెప్పారు. వారానికి మూడు రోజులు ఇంగ్లీష్, గణితంలో పోటీ పరీక్షలకు అవసరమైన అంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని.. క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ చాటారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పిల్లలను పాఠశాలలకు పంపుతున్నారని, వారిని సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని సూచించారు. విద్యతోపాటు విలువలు, క్రమశిక్షణ, మానవత్వం, దేశభక్తి వంటి లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించాలని కోరారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు త్వరలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేపడతామని తెలిపారు. అనంతరం నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులను సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా కక్షిదారులకు అవగాహన

### అడిషనల్ డీసీపీ

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ఈ నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేలా కక్షి దారులకు అవగాహన కల్పిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని అడిషనల్ డీసీపీ రామానుజం అధికారులను ఆదేశించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, టెక్నికల్ టీమ్ తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్న కేసులను గుర్తించాలని సూచించారు. సంబంధిత కక్షి దారులను సంప్రదించి, జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. కేసుల పరిష్కారంలో పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కక్షి దారుల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నచిన్న వివాదాలు, రాజీ పడదగిన కేసులు సత్వరమే పరిష్కారమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కక్షి దారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం అందుతుందని అడిషనల్ డీసీపీ పేర్కొన్నారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## తొక్కించిన 385 బుల్లెట్ సైలెన్సర్స్ వేలం

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

రోడ్ రోలర్ తో తొక్కించిన 385 బుల్లెట్ సైలెన్సర్స్ ని ఆగస్టు 7 న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గల పోలీస్ శిక్షణ కేంద్రంలో పాత ఇనుప దుకాణదారులకు వేలం పాట నిర్వహించి అప్పగించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లలో నిబంధనలు విరుద్ధంగా బుల్లెట్ వాహనాలకు అమర్చి నడుపుతున్న సుమారు 385 బుల్లెట్ సైలెన్సర్లను సీజ్ చేసి తొలగించడం జరిగిందని, నిబంధనలు ప్రకారం సోమవారం రోజున ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రం నందు రోడ్ రోలర్ తో తొక్కించి, అనంతరం సైలెన్సర్స్ ని వేలం పాట నిర్వహించి పాత ఇనుప దుకాణదారులకు అప్పగించడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన వ్యాపారులు వేలం పాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రతి మండపం వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షి ంచాలని సూచించారు. నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపులో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి వాటిపై నిఘా ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు, పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, గణేష్ మండపాల నిర్వాహకులతో వేరువేరుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలు, వారి పరిచయాలు, వివాదాలకు సంబంధించిన అంశాలపై స్థానిక పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. పండుగలు, ఉత్సవాలు, ముఖ్యమైన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షి స్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షి ంచకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్‌పోలీస్ సంక్షేమ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని చాటుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠ్యాంశ బోధించి ఆకట్టుకున్న విద్యార్థులు సోహిత్, ఆసియా ఫిర్దోస్, హర్షిత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలో సింగరేణి వినాశనం

**నల్ల నేలపై గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**ఏరియా గెట్ మీటింగ్, కాపు కృష్ణ**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:





కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని, అది 1000 రోజుల ప్రజా పీడన అని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్2 వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్లో, అనంతరం మణుగూరు పట్టణంలోని వేణు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో సింగరేణి సంస్థలో పురోగతి కంటే విధ్వంసమే కనిపిస్తోందని, ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలే ఈ శతాబ్దపు అతిపెద్ద మోసమని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో సింగరేణి ఉత్పత్తి, లాభాలు, బోనస్లలో రికార్డు స్థాయి పురోగతి సాధించి స్వర్ణయుగాన్ని చూసిందని గుర్తుచేశారు. ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు, 250 గజాల స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం, ఇన్కమ్ టాక్స్ మినహాయింపు హామీలను ప్రభుత్వం విస్మరించి కార్మికుల నోట్లో మన్ను కొట్టిందన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి నల్ల నేలపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 10తారీఖు తర్వాత సింగరేణి సంస్థ యాజమాన్యం ఖచ్చితంగా గుర్తింపు ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు. సింగరేణికి రావాల్సిన రూ.60,000 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని, ప్రైవేటీకరణను నిలిపివేసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర రావు, ఏరియా బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, సెంట్రల్ బ్రాంచ్ నాయకులు జంగం రాజ్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, మురళీకృష్ణ, బద్దుల ప్రవీణ్, కమటం పరమేశ్, సాంబార్ రాజశేఖర్, పి.కె. నాగరాజు, చిరుత వెంకటేశ్వర్లు, పడ్డం శ్రీనివాస్, గూగులోత్ రమేష్ నాయక్, కోన వెంకటేష్, సర్వే నరేష్, తక్కి, కటారి ప్రసాద్, బీరయ్య, ఇమ్రాన్, తన్నీరు లింగయ్య, మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, ఎడ్ల శ్రీనివాస్, వట్టం రాంబాబు, కుంట లక్ష్మణ్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, నూకారపు రమేష్, ఆవుల నర్సయ్య, అక్కి నరసింహారావు, భోశెట్టి రవి పెద్ద సంఖ్యలో కార్మికులు, పాల్గొన్నారు.




## యర్రం చిన్నప్పయ్యకు ఘన సన్మానం..



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు ప్రొఫెసర్ యర్రం చిన్నప్పయ్యను అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. త్వరలోనే విద్యార్థులకు సమాజ స్థితిగతులపై అవగాహన కలిగించేందుకు పలు ప్రతిభ పోటీలు నిర్వహిస్తామనితెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు కృషి చేసిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. తనను సన్మానించిన అంబేడ్కర్ సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు యం శ్రీనివాసరావు, డీ. వెంకన్న, పీరినాకి నవీన్, బూర్గుల సతీష్, వేమూరి రఘు, ఉల్లోజు బాబీ, పెరుమాళ్ల కృష్ణ,, భాస్కర్ రావు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05 :

నిరు పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం శివలింగాపురం గ్రామానికి చెందిన కే.ఉపేంద్ర నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులే.

డి అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 5:




ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదని,విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శి అని రామచంద్రపురం సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి అన్నారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ స్వాతి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అంతటి ప్రభావాన్ని చూపించేది గురువు మాత్రమేనన్నారు. ఉపాధ్యాయులు అందించే విద్య, క్రమశిక్షణ, విలువలు విద్యార్థులకు జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తరగతి గదిలో వెలిగించే ఒక్క జ్ఞానదీపం ఒక కుటుంబాన్నే కాదు, సమాజం మొత్తాన్ని వెలుగులోకి తీసుకురాగలదన్నారు. సమాజ అభివృద్ధికి, దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు మానవీయ విలువలు, సంస్కారం, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందిస్తున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి విద్యార్థులే రేపటి మార్గనిర్దేశకులు



అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 05:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొండికుంటలోని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులలో ఉపాధ్యాయుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే ఉపాధ్యాయుల వేషధారణలో పాల్గొన్న చిన్నారులను సర్పంచ్ మర్రి సంధ్య అభినందించి,వారి ప్రతిభను ప్రశంసించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పుస్తక విద్యతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థి తనకు నచ్చిన రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ,చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత



లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని సర్పంచ్ తెలిపారు.విద్యార్థుల చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఈరోజు విద్యార్థులే రేపటి సమాజానికి మార్గదర్శకులని,వారి భవిష్యత్తు బలంగా ఉంటేనే గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ మర్రి సంధ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నింటిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే పాయం




మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్05:

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో పాటు అన్నింటిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో మాట్లాడారు. నిర్వహించారు.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తున్నారని కొనియాడారు. మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.పాధ్యాయులను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్వర్ణజ్యోతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీలో అడ్మిషన్ల గడువు పొడిగింపు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:

ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీలో ప్రవేశాల కోసం ఈనెల 7వ తేదీ వరకు వాకిన్ అడ్మిషన్ల గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి తెలిపారు. ఐటిఐలోని మెకానిక్ డీజిల్ ట్రేడ్తో పాటు, ఏటీసీలోని రోబోటిక్స్, ఎంపీసీఏ, వాడిఫామ్ , ఈడీ టీ , సీ ఎన్ సీ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేరుగా కాలేజీకి వచ్చి ప్రవేశం పొందవచ్చని, కొత్తగా అడ్మిషన్ కోరేవారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 11 గంటల లోపు కళాశాలకు వచ్చి ఆన్లైన్ దరఖాస్తు పూర్తి చేసుకుని సీటు పొందవచ్చని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు [illegible] వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గురుపూజోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండలంలో శనివారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) వేడుకలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. దమ్మపేటలో జరిగిన కార్యక్రమంలో విద్యా రంగంలో విశేష సేవలందించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ "విద్య అనేది కేవలం పుస్తకాల్లోని జ్ఞానం మాత్రమే కాదు; అది జీవితాన్ని ప్రభావితం చేస్తుంది, సమాజాన్ని పునర్నిర్మించే మహత్తర శక్తి" ని స్పష్టం చేశారు. సమాజ పురోగతికి, వ్యక్తుల సమగ్ర వికాసానికి విద్య అత్యంత



కీలకమైన పునాది అని పేర్కొంటూ విద్య యొక్క ప్రయోజనాలను వివరించారు. విద్య మనిషికి మంచిచెడులను విచక్షి ఒచే ఆలోచనా శక్తిని, సమాజంలో ధైర్యంగా జీవించే ఆత్మవిశ్వాసాన్ని అందిస్తూ క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందన్నారు. అలాగే నాణ్యమైన విద్య మంచి ఉద్యోగ, వ్యాపార అవకాశాలను తెచ్చిపెట్టి ఉన్నత శిఖరాలను చేరుకునే దిశగా, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి శక్తివంతమైన సాధనంగా మారుతుందని తెలిపారు. సమాజానికి దిశానిర్దేశం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ ఆయిల్‌ఫెడ్‌కు ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలి

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని 15,984.50 చదరపు గజాల భూమిని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ (టీఎస్ ఆయిల్‌ఫెడ్)కు ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పామ్ గ్రోయర్స్ సొసైటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు తుంబూరు ఉమా మహేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య లు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేరుతో అశ్వారావుపేట లో ఆయిల్ ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శబావత్ శంకర్ కు వినతిపత్రం సమర్పించారు. ముందు గా ఆయిల్ ఫాం రైతు సమాఖ్య ఆధ్వర్యంలో ఆయిల్ ఫెడ్ స్థానిక డివిజనల్ కార్యాలయం లో సమాఖ్య బాధ్యులు ఆయిల్ ఫెడ్ ఆస్తులు కాపాడాలని, ఆయిల్ ఫెడ్ లో ప్రైవేటీకరణ ను నిలువరించాలని ప్రదర్శన చేసారు. అనంతరం సమాఖ్య బాధ్యులు మాట్లాడుతూ హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని ప్లాట్ నం.1లో 15,984.50 చదరపు గజాల భూమిని అప్పటి ఏపీఓఐఎల్‌ఫెడ్ కు ప్రభుత్వం కేటాయించిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆయిల్‌ఫెడ్ పరిధిలోని భూమి ఎంతో కీలకమని సంఘం పేర్కొంది. రైతులకు మేలు చేసే విధంగా ఆయిల్‌పామ్ కార్యకలాపాలకు ఈ భూమిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని,ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## పాయం మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు:ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



పాయం దుర్గారావు అకాల మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలానికి చెందిన ప్రముఖ ఆదివాసీ నాయకుడు పాయం దుర్గారావు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జారె దుర్గారావు పార్థివదేహాన్ని శనివారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శవ పంచనామా పనులు దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాయం దుర్గారావు మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని, ఆయన ప్రజల కోసం చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

## జిల్లా ఉత్తమ సిఆర్‌పిగా ప్రభాకరాచార్యులు

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



జిల్లా స్థాయి ఉత్తమ సిఆర్‌పిగా అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సముదాయంలో సిఆర్‌పిగా విధులు నిర్వహిస్తున్న సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఎంపికయ్యారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం క్లబ్ లో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా విద్యాధికారి వాసంతి, కొత్తగూడెం ఎంమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, గ్రంథాలయ ఛైర్మెన్ వీరబాబుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కాంప్లెక్స్ స్థాయిలో బాలసాహిత్యాన్ని పెంపొందిస్తూ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ బడిబయటి పిల్లల్ని బడిలో చేర్పించడం లో చేసిన కృషికి గాను జిల్లాలో ఉత్తమ సి.ఆర్.పిగా అవార్డును పొందారు. ఉత్తమ సి.ఆర్.పిగా ప్రభాకరాచార్యులు ఎంపిక కావడం పట్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరుచూరి హరిత, ఎంఇఓ పొన్నగంటి ప్రసాదరావు, జిల్లా సెక్టోరల్ అధికారులు, ఉపాధ్యాయులు, సి.ఆర్‌పిలు, ఐఆర్‌పిలు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, అశ్వారావుపేట ట్రస్మా కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ 420 హామీలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా ఐదో రోజు శనివారం అశ్వారావుపేటలో ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు కోరుతూ బిఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు 'హైదరాబాద్ యూత్ డిక్లరేషన' పేరుతో యువతను, విద్యార్థులను నమ్మించి, తీరా అధికారంలోకి వచ్చాక వారిని నిలువునా మోసం చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతామని, ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను దారుణంగా వంచించిందని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలేసి యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యాదవ సంఘం తరపున పూజారికి రూ.5వేలు అందజేత

**దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



దమ్మపేట అతి పురాతన దేవాలయమైన సంతాన వేణుగోపాల స్వామి గుడి పూజారికి దమ్మపేట శ్రీకృష్ణ యాదవ సంఘం తరపున శ్రీకృష్ణ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.5వేలను కేవలం పూజారి నిత్య అవసరాల నిమిత్తమే ఇవ్వటం జరిగింది. ఈ డబ్బులు దేవుడు భూమి వేలంలో తాళ్ల వెంకటేశ్వరావు పేరుమీద పాడడం జరిగింది. కానీ అప్పటికే వేరే రైతుకి ఇవ్వటం వల్ల వారు నారు పోసుకొని దుగాలేసుకుని ఉండటం జరిగింది. ఏది ఏమైనాప్పటికీ బహిరంగంగా పదిమందికి తెలిసేటట్టు ఆక్షన్ పెట్టించి పాడారు. అందువలన ఒక రైతు ఇబ్బంది పడటం జరిగింది. అది కరెక్ట్ కాదనే భావంతో ఆరోజు ఆ రైతుని మా యాదవ్ సంఘం వారు రూ.5వేలు పూజారికి ఇవ్వండి మీరు ఇబ్బంది పడటం కూడా మంచిది కాదనే సద్భావంతో అదే రైతుకి ఈ పంట వేసుకోమనడం జరిగింది. ఆ యొక్క నగదును పూజారికి యాదవ సంఘం తరపున రైతు చేతుల మీదుగా ఇప్పించారు.

## జగదీశ్ రెడ్డి ఖబర్దార్: కాట్రం స్వామిదొర

**దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఏపీ ప్రభుత్వం పై దుర్భాషలాడిన జగదీశ్ రెడ్డి ఖబడ్దార్ అని అశ్వారావుపేట టీడీపీ నాయకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర హెచ్చరించారు. శనివారం దమ్మపేట టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి ఒడిసినప్పటికి మీకు సిగ్గు రాలేదు మీ చీకటి ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి తో పెట్టుకున్న మీకు ఇక పుట్టగతులు లేకుండా పోతారని ఈసారి మీకు 12 సీట్లు రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు ఎండి వలీపాషా, తేళ్ల చెన్నయ్య, నార్లపాటి శ్రీనివాసరావు, పానుగంటి రామారావు, వారధి సత్యనారాయణ, సొసైటీ వైస్ ఛైర్మన్ కట్టం ఎర్రప్ప, తెలుగుదేశం సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, తెల్లం రామారావు, కణితి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ కర్మాగార మేనేజర్‌ను సన్మానించిన ఆలపాటి

**దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



దమ్మపేట మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబును పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పామాయిల్ ధరలు పెరిగినందుకు రైతులను మంచిగా చూసుకున్నందుకుగాను అప్పారావుపేట ఒక పేరు తెచ్చినందుకుగాను మేనేజర్‌ని సన్మానించి సత్కరించినట్లు ఆలపాటి ప్రసాద్ తెలిపారు. మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్ ,కేవీ సత్యనారాయణ, పగడాల రాంబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులకు ఘన సన్మానం.

## .శిష్యుల గురుభక్తి గురుదేవులకు వందనం.

ఏన్కూరు,సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

:డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని..ఏన్కూరు మండలంలోని ప్రభుత్వ..ప్రైవేటు పాఠశాల లు..కళాశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా వి ద్యాసంస్థల్లో రాధాకృష్ణన్ చిత్రపటాలకు



పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉపాధ్యాయులను వి ద్యార్థులు శాలువాలు..పూలమాలలతో సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త విద్యావేత్తగా దేశానికి విశిష్ట సేవలందించారని కొని యాడారు.ఆయన 1952లో భారత తొలి ఉపరాష్ట్ర పతిగా..అనంతరం 1962లో దేశ రెండో రాష్ట్రపతిగా బాధ్యత లు చేపట్టారని తెలిపారు.1954లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను అందుకున్నారని గుర్తు చేశా రు.అత్యున్నత పదవుల్లో ఉన్నప్పటికీ ఆయన ఏనాడూ ఆడంబరాలకు వెళ్లకుండా నిరాడంబర జీవితాన్ని



గడిపార ని పేర్కొన్నారు.రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం మాత్రమే తీసుకొని.. మిగతాది ప్రధాన మంత్రి సహాయనిధికి తిరిగి ఇచ్చేవారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సమయంలో విద్యార్థులకు..శ్రద్ధగా వి ద్యాబోధన చేయడంతో పాటు వారిపై ప్రేమాభిమానాలు చూపేవారని తెలిపారు.రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ఆ యన శిష్యులు..అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు సిద్ధం కాగా..తన పుట్టిన రోజును ప్రత్యేకంగా జరుపుకోవడం కంటే దేశంలోని ఉపాధ్యాయులను గౌరవించేలా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని రాధా కృష్ణన్ సూచించారని తెలిపారు.అప్పటి నుంచి సెప్టెంబర్ 5వ తేదీన దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ని ర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు.ఉ పాధ్యాయు డు వృత్తి నుంచి..రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ అని..ఆయన ఆ శయాలను..ఆకాంక్షలు ప్రతి ఒకరికి మార్గదర్శకం కావాలని అన్నారు .విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉ పాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు.రాధాకృష్ణన్ విద్యా రంగానికి చేసిన సేవలు ఆదర్శనీయ మని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ. .క్రమశిక్షణ..పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. విద్య..జ్ఞానం..క్రమశిక్షణతో జీవితానికి దిశానిర్దేశం చేసేది గురువులేనని అన్నారు.రాధాకృష్ణన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులలో నైతిక విలువలు..దేశభక్తి..సామాజిక బాధ్యతను పెంపొందించాలని సూచించారు.మండలంలోని పలు పాఠశాల ల్లో విద్యార్థులు..ఉపాధ్యాయుల పాత్రలను పోషించి..వారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.పలుచో ట్ల సాంస్కృతిక కార్యక్రమాలు..ఆటపాటలు నిర్వహించారు.విద్యార్థులు తమ గురువులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కార్డులు..పుష్పగుచ్ఛాలు అందజేశారు.దీంతో ఆయాపాఠశాలల్లో సందడి నెలకొం ది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల ం,తదితరులు పాలుగోన్నారు.




## బి ఆర్ ఎస్ అధికారం కోసం ప్రతి ఒక్కరూ సైనికులు గా పనిచేయాలి :మాజీ మంత్రి పువ్వాడ



వైరా టౌన్ సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త)

టిఆర్ఎస్ అధికారం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జున రావు, వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, మద్దెల రవి, ఏదునూరి శ్రీను, నూకల వాసు, వదినేపల్లి చక్రవర్తి, షేక్ సైదా, సింగవరపు నరేష్, వేముల శివకృష్ణ, వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, తడికమల శ్రీనివాసరావు, కట్ట శేఖర్, బాబు తదితరులు పాల్గొన్నారు

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు.




ఏన్కూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

:మ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యా య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రాధా కృ ష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకట సాయి మా ట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. .క్రమశిక్షణ..పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రాధాకృష్ణన్ విద్యా రంగాన్ని చేసిన సేవలు ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యా ర్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

వైరా టౌన్ సెప్టెంబర్ 05 (ప్రభాతవార్త)

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వైరా మండల విద్యాశాఖ, మరియు మండల ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో వైరా మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం. మండల విద్యాశాఖాధికారి శ్రీ చావా శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా మున్సిపల్ టౌన్ చైర్‌పర్సన్ శ్రీమతి కాపా చంద్రకళ విచ్చేసి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. గరికపాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఉపాధ్యాయుల ప్రాముఖ్యత, వారి శక్తి సామర్థ్యాలు, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర, సమాజ అభివృద్ధికి వారు అందిస్తున్న విశిష్ట సేవలు గురించి వివరించారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం బోధనకే పరిమితం కాకుండా, సమాజానికి మార్గనిర్దేశం చేసే మహోన్నత బాధ్యతతో కూడుకున్నదని కొనియాడారు. అనంతరం వైరా మండలంలోని ప్రతి కాంప్లెక్స్ నుండి ఐదుగురు చొప్పున మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా



సన్మానించారు. అదేవిధంగా మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల నుంచి 8మంది గతసంవత్సర కాలంలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన 9మంది ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారి ప్రతిభను గౌరవిస్తూ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం వైరా మండలంలో ఉపాధ్యాయ సమాజానికి మరింత స్ఫూర్తిని, ఉత్సాహాన్ని అందించింది.

## వైరా అభివృద్ధిని చూసి మాట్లాడాలి..

వైరా టౌన్ సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త)

అభివృద్ధిని చూడలేని బీఆర్ఎస్ నాయకులు రాజకీయ అక్కసుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సారథ్యంలో ప్ర భుత్వం 1000 రోజుల్లోనే అనేక అభివృద్ధి కార్య క్ర మాలను చేపట్టిందని , రాజకీయ అక్కసుతో తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆమె తీవ్రంగా ఖండించారు. విమర్శలు చేసే ముందు గత పాలనలో వైరా మున్సిపాలిటీకి ఎన్ని నిధులు తీసుకొచ్చారు? ఎన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టారు? అనే విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో



రూ.400 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని , 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించడం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లతో చర్యలు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ అభివృద్ధి. పట్టణ అభివృద్ధి, వాణిజ్య అవసరాల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.7.50 కోట్లు, పట్టణ సుందరీకరణ, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.52 కోట్లకు పైగా నిధులు తీసుకు వచ్చారని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో వైరా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత తనపై ఉందని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయని, ఇవన్నీ చూసిన తర్వాత కూడా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంపై బురదజల్లే విధంగా తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. రాజకీయ విమర్శలు ఆరోగ్యకరంగా ఉండాలని డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోళ్ళ గంగారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారా ములు, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, కౌన్సిలర్లు ధీరావత్ వెంకటేశ్వర్లు, మోర్ శ్రీకాంత్, రాచబంటి బల రామయ్య, నాయకులు డాక్టర్ ఉండ్రు శ్యాం బాబు, కొల్లి రమేష్, తెళ్ళూరి వీరయ్య, బొడ్డు కృష్ణ, బత్తుల కొండలరావు, వన్నవరపు కొండలు, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్న కిరణ్, సహోపాధ్యాయురాలు సుశీల ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పాలకవర్గ సభ్యులు భాగం రంగారావు, గ్రామ పెద్దలు సూదనపు కోటయ్య శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను కొని యాడారు.హెచ్ఎం రత్న కిరణ్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందడం, పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఆదర్శంగా నిలపటం, విద్యార్థులకు నాణ్యమై న విద్యా బోధన చేసి విద్యార్థుల సంఖ్యను గణ నీయంగా పెంచి పాఠశాలకు మండల, జిల్లా స్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడం గర్వ కారణం అన్నారు.అనంతరం వారు విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ పంపిణీ చేశారు.విద్యార్థులు చక్కగా చదువుకొని విద్యా రంగంలో రాణించుటకు ప్రాథమిక దశ నుండే కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం కన్నా "మధు బాబు" సహాయమే ఎక్కువ

**గ్రామ అభివృద్ధి కోసం కీలక పాత్ర**

**పోషిస్తున్న మధుబాబు**

**విద్యార్థులకు బ్యాగులు బెంచీలు**

**పంపిణీ కార్యక్రమంలో**

**కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట**

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త





మండల పరిధిలోని గంగారం గ్రామంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ప్రభుత్వ సహాయం కన్నా గ్రామ అభివృద్ధి దాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి సహాయం ఎక్కువగా కనిపిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ అన్నారు. దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, దాసరి వెంకటరామిరెడ్డి రాజకుమారి సౌజన్యంతో కుమారుడు గ్రామాభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువ నేత దాసరి మధుమోహన్ రెడ్డి రూ 10 లక్షల రూపాయల విలువైన బ్యాగులు, బెంచ్ లను పాఠశాలల, విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతులమీదగా అందజేశారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తన గ్రామ పరిధిలో పాఠశాల కు కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు కూడా బ్యాగులు బెంచీలు ఇవ్వాలని అడిగిన వెంటనే దాసరి మధుబాబు అంగీకరించి మండల వ్యాప్తంగా ఇవ్వటానికి అంగీకరించినందుకు ఈ సందర్భంగా డాక్టర్ దయానంద మధుబాబును అభినందించారు. గ్రామంలో ఎవరికి అవసరం ఉన్నా ముందుకు వచ్చి వారిపనులు చేస్తున్న మధు బాబుకు కూడా భవిష్యత్తులో మీరు పూర్తి సహాయ సహకారాలుఅందించాలని గ్రామస్తులను డాక్టర్ దయానంద్ కోరారు. బాగా చదువు కోండి మీకు కావలసిన యూనిఫారాలు, షూస్, బ్యాగులు, వచ్చే ఏడాది మరిన్ని ఏర్పాటు చేస్తానని, అలాగే తన తల్లిదండ్రుల వెంకటరామిరెడ్డి రాజకుమారి సహాయ సహకారాలతో డైనింగ్ హాల్ కూడా త్వరలో పూర్తి చేసి ఇస్తానని గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామాన్ని కోట్లాది రూపాయలు తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్న దాసరి మధుమోహన్ రెడ్డిని ఎంపీడీవోస హెచ్నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు దాసరి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమలపాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, హెడ్మాస్టర్ జయరాజు, ఎం పి ఓ జోష్న దేవి, సర్పంచులు కాకర్ల రేవతి, మందపాటి మోనిక నరేందర్ రెడ్డి, ధారావత్ సునీత కృష్ణ, ఉప సర్పంచ్ బెజవాడ రాదా, గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు శివ వేణు, దొడ్డ శ్రీనివాసరావు, కోలగట్ల చెన్నారావు, కరాటే రమేష్, కోటమర్తి రమేషు, జల్లిపల్లి వాసుదేవరావు, బండారు మారేశ్వర రావు, జోహార్ లాల్, తదితరులు తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండువేల మంది విద్యార్థులకుబ్యాగులు బెంచీలు పంపిణీ

**.రూ పది లక్షల రూపాయల**

**విలువైన బ్యాగులు సామాగ్రి**

**9 గ్రామాలకు పంపిణీ చేసిన**

**"మధుబాబు"**

**హాజరైన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట**

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త





సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ మండల యువ నేత, దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని స్వర్గీయ దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 మంది విద్యార్థిని విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు , బెంచీలను కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతులమీదుగాఅందించారు. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు సబ్జెక్టు పుస్తకాలు, నోట్స్ లు, కంపాస్ బాక్సులు, తదితర పట్టుకెళ్లడానికి వీలుపడే విధంగా బ్యాగులను, పాఠశాలల్లో నేలపైకూర్చోకుండా బెంచీల మీద కూర్చొని చదువుకునే విధంగా ఉచితంగా బెంచిలు, బ్యాగులను దాసరి మధుమోహన్ రెడ్డి ముందుకొచ్చి ఇవ్వటం జరిగింది. విద్యార్థులు పుస్తకాలకు బ్యాగులను, పాఠశాలలో విద్యార్థులు బెంచీలు పై కూర్చొని చదువుకోటానికి దాదాపు పది లక్షల రూపాయల విలువ కలవి గంగారం, రామ గోవిందాపురం, పాకల గూడెం, నారాయ ణపురం బేతపల్లి,సత్యనారాయణపురం తాళ్లమడ, రామానగరం, గ్రామాలకు చెందిన దాదాపు 2000 మంది విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగులను, బెంచీలును అందజేయడం జరిగింది. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దాసరి వెంకట్రామిరెడ్డి ( చిట్టి నాయన) దాసరి రాజకుమారి లా సౌజన్యంతో కుమారుడు గ్రామ అభివృద్ధి దాత దాసరి మధుమోహన్ రెడ్డి పెద్ద మనసుతో ముందుకు వచ్చి తను సంపాదించిన దాంట్లో గ్రామాన్ని అభివృద్ధి చేయటానికి ప్రజలకు విద్యార్థులకు కావలసిన కోట్లాది రూపాయల విలువైన పనులుచేస్తూ ఉన్న దాసరి మధుమోహన్ రెడ్డిని ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ జయరాజ్, పాఠశాల సిబ్బంది, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హై స్కూల్ కి చెందిన ఆంగ్ల టీచర్శ్రీనివాస్,తదితరులను ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్విజయకుమార్, దాసరి మధుబాబు లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రహనా కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, ఎంపీఓ జోష్ణ దేవి ,గంగారం, రామ్ గోవిందాపురం, పాకలగూడెం, సర్పంచులు కాకర్ల రేవతి, మందపాటి మోనిక నరేందర్ రెడ్డి, ధరావత్ సునీత కృష్ణ, ఉప సర్పంచ్ బెదవాడ రాధ, గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, కోలాగట్ల చెన్నారావు, కరాటే రమేష్, కోటమర్తి రమేష్ ,జోహార్ లాల్, జల్లిపల్లి వాసుదేవరావు, బండారు మారేశ్వరావు, జగదీష్, కొండపల్లి మహేష్, తదితరులతోపాటు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన అంగన్వాడి చిన్నారులు

**జిల్లా డిడబ్ల్యూఓ ప్రమీల**

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



సత్తుపల్లి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని కిష్టారం సెక్టార్ లోని కిష్టారం అంగనవాడి త్రీ కేంద్రంలోని చిన్నారులకు ఆరోగ్య లక్షి ్మ పథకంలో భాగంగా ఆకుకూర పప్పులో మరో ఇతర రకాల ఆకు కూరలో పడిందని అనుమానంతో పిల్లల్ని ముందు జాగ్రత్తగా ఐసిడిఎస్ సిబ్బంది హాస్పటల్కు తరలించి వైద్య చికిత్స చేయించి తిరిగి పిల్లలు ముగ్గురిని ఇంటికి సురక్షి తంగా చేర్చినట్లు ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారిని ఏ ప్రమీల శనివారం ప్రభాతవార్తకు వివరించారు. ఈనెల 1వ తేదీన కిష్టారం అంగన్వాడి త్రీ సెంటర్లలో మేను ప్రకారం ఆకుకూరతో చేసిన పప్పులో మరో ఆకు పడ్డట్టు అనుమానం రావడంతో భోజనం తిన్న ముగ్గురు పిల్లల్ని, ఇద్దరు తల్లులను కూడా సత్తుపల్లి ప్రభుత్వహాస్పిటల్ కి తరలించి అక్కడ నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి రక్త పరీక్షలు, ఈసీజీ, ఎకో, చేయించినప్పటికీ పిల్లలకి ఏ విధమైన ఇబ్బంది లేదని వైద్యులు చెప్పడం జరిగింది. మూడవ తేదీ తాను కూడా ఆస్పత్రికి వెళ్లి పిల్లల ను పరిశీలించి తల్లుల కోరిక మేరకు ఖమ్మం ఆసియన్ అండ్ ప్రశాంతి ప్రైవేటు హాస్పటల్ కూడా తీసుకెళ్లి పరీక్షలు చేయించి అక్కడ కూడా పిల్లలు ఆరోగ్యంవంతంగా ఉన్నారని వైద్యులు చెప్పటంతో పిల్లలు ముగ్గురిని తిరిగి తల్లులకు అప్పజెప్పడం తో వారిని సురక్షి తంగా ఇంటికి తీసుక రావటం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల వివరించారు.

## ఉపాధ్యాయులేసమాజానికి మార్గదర్శకులు

**కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా**

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



విశిష్ట తత్వవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.సత్తుపల్లి పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి నక్కరాజేశ్వరరావు కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగాని వాళులర్పించారు.అనంతరం సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పాత సెంటర్లోని జడ్.పి.హెచ్. ఎస్పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సమాజానికి విలువలు, క్రమశిక్షణ, నైతికతను అందిస్తూ భావి తరాల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వార్డు కౌన్సిలర్లు బండారు శరత్, జగనాదం శీను, వీరి వాడ అపర్ణ నాగభూషణం, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు, మహమ్మద్ కమల్ పాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ద్వారానే పిఏసిఎస్ ల పాలక వర్గాలను ఎన్నిక చేయాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాలను నామినేట్ చేసే పద్ధతిలో కాకుండా ఎన్నికల ద్వారానే ఎంపిక చేయాలని జిల్లా లోని వివిధపిఏసిఎస్ సంఘాల చైర్మన్ లు, రైతులు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం లోని జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు కలెక్టర్ దివాకర్ టిఎస్ కు జిల్లా లోని పిఏసిఎస్ చైర్మన్ లు, రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 908 పిఏసిఎస్ ల పదవీకాలం ముగిసి ఏడాదికి పైగా గడిచిందని చెప్పారు. ప్రస్తుత జిల్లా పరిధి లోని పిఏసిఎస్ లలో సభ్యులుగా ఉన్న రైతులను తమ సొసైటీ పాలకవర్గాల పదవీ కాలాన్ని ఇప్పటికి రెండుసార్లు పొడిగించారని చెప్పారు. తెలంగాణ కోపరేటివ్ యాక్ట్ చట్టం 1964, కేంద్ర ప్రభుత్వం నియమించిన వైద్యనాద కమిషన్ సిఫారసుల (సహకార సంఘాల్లో ప్రభుత్వ జోక్యం పరిమితంగా ఉండాలని, పదవీకాలం పూర్తయిన వెంటనే ఎన్నికలు నిర్వహించాలని 2005లో వాటి ప్రభుత్వం ఆమోదించిన సిపారసులు) ప్రకారం పాలకవర్గ గడువు ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి సకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని చెప్పారు. కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపకుండా సొసైటీల లోని రైతులమైన మా ఆమోదం లేకుండా, ప్రస్తుతం ఉన్న సొసైటీ ల పాలకవర్గాలను తొలగించి, నామినేటెడ్ పద్ధతి ద్వారా సొసైటీల నూతన పాలకవర్గాలను నియమించేందుకు సిద్ధమవుతుందని చెప్పారు. నామినేషన్ ల ద్వారా సొసైటీల పాలకవర్గాలను ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని వారు చెప్పారు. సహకార చట్టం 1964 లోని సెక్షన్ 1150 (3) ప్రకారం ఎన్నికల ప్రక్రియ ద్వారా కాకుండా రైతుల సమ్మతి లేకుండా నామినేషన్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించడం అంటే సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని వారు చెప్పారు. కావున, నామినేషన్ పద్ధతిలో పిఏసిఎస్ ల ప్రక్రియను విడనాడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 908 పిఏసిఎస్ ల పాలకవర్గాలకు వెంటనే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. పిఏసిఎస్ లపాలకవర్గాల ఆధ్వర్యంలో సొసైటీలు అభివృద్ధి చండి విధంగా చర్యలు చేపట్టాలని వారి కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సహకార వ్యవస్థను కాపాడవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ పిఏసిఎస్ ల చైర్మన్ లు నాగచంద్రారెడ్డి, చావా వేణు, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, బి.లక్ష్మణరావు, తీగ రమణయ్య, జయశ్రీ, వెంకటేశ్వర్లు, అంజయ్య, వెంకటరెడ్డి, చెన్నయ్య, జి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెంలో బాసర తరహా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలి

**.తిరుమలాయపాలెం ప్రభాతవార్త్ సెప్టెంబర్ 5**

తిరుమలయపాలెం మండలంలో బాసర తరహ ఐ ఐ ఐ టి విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలని జిల్లా జేపీసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ కోరారు. 40 మంది సర్పంచుల అఖిలపక్షాల అభిప్రాయం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా అందజేశారు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పితే ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాద్ జిల్లా, నల్గొండ , సూర్యాపేట, వరంగల్ జిల్లా సగభాగంలో ఉన్నటువంటి దాదాపు ఆరు జిల్లాల పేద మధ్యతరగతి పిల్లలకు విద్యను అందించిన వారు అవుతారన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఐ ఐ ఐ టి విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారని ముగ్గురు మంత్రులు కూడా శ్రద్ధ చూపితే విశ్వవిద్యాలయం నిర్మించడానికి కావలసిన స్థలం సుబ్లేడు గ్రామంలో సర్వేనంబర్ 149 లో 65 ఎకరాల ప్రభుత్వ భూమి సన్నద్ధంగా ఉన్నందన్నారు. నిరుద్యోగులకు కూడా సుమారు 1000 నుంచి 1500 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.



# ఘనంగా ఉట్ల పండుగ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు దేవాదాయ శాఖ, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ రాజగోపాలస్వామి దేవాలయంల వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం, గ్రామం లోని వివిధ ప్రదేశాలలో శ్రీస్వామివారి ఊరేగింపు తో పాటు ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఈవో కే.శ్రీకాంత్, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం ఈవో శ్రీనివాస రెడ్డి, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీ రాజగోపాల స్వామి దేవాలయం అర్చకులు టి. వంద్యం నాద నా చార్యులు, యం.కృష్ణమాచార్యులు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు లింగం యలమంద, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు నాగేశ్వరావు యాదవ సంఘం పెద్ద గొల్ల కుర్రి శీను, యాదవ సంఘం నాయకులు మన్నె కృష్ణారావు, చిలకల సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా కనపర్తి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామంకు చెందిన గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఖమ్మం లోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా విద్యాశాఖాధికారి సదానందం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,జిల్లా విద్యాశాఖాధికారి సదానందం చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు వెల్లడించారు. గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు లభించడం పట్ల గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మిత్రులు, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఉన్నత పాఠశాలలో ప్రోత్సాహక బహుమతులు అందజేత .

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త**

మండలంలోని ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు రూపంలో ప్రోత్సాహక బహుమతి ప్రధానం చేయడం జరిగింది. టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు. వారి తల్లిదండ్రులైన ధారావత్ గోలియా, జానకిల జ్ఞాపకార్థంతో అందజేశారు. అత్యధిక మార్కులు సాధించిన ఇంగ్లీష్ మీడియం లో మొదటి బహుమతి మేకపోతుల భవ్యశ్రీ 489 మార్కులు చింతపల్లి,,రెండో బహుమతి వల్లపు వినీల 484 మార్కులు చింతపల్లి, తెలుగు మీడియంలో మొదటి బహుమతి ధరావత్ కవిత, రెండో బహుమతి సయ్యద్ అజీమ్ తిరుమలాయపాలెం ,కాగా ఈ ప్రోత్సాహక బహుమతులు అందజేసిన వ్యక్తి తిరుమలాయపాలెం గ్రామవాసి, పాఠశాల పూర్వ విద్యార్థి, రూరల్ మండలంలోని ఎంపీపీఎస్ గుదిమళ్ళ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్,ఎస్ జి టి గా పనిచేస్తున్నారు ఆయన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ , టిఆర్టిఎఫ్



రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. రాములు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఈ ప్రోత్సాహక బహుమతి కూడా అలానే కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**తిరుమలాయపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 5**

బీరోలు మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు జిల్లా ఎన్హెచ్చ్ పిడబ్ల్యుడి ఏపిఎం శారద , ఏపీఎం సత్యనారాయణలు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల పునారావస కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మనందరికీ చాలా సంతోషకరమైన విషయమని అన్నారు ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక మంచి విద్యార్థి ఉన్నట్లయితే దేశం బాగుపడుతుందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారన్నారు మానసిక దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని విధాలుగా తమ వంతు సహకారం అందచేస్తామన్నారు. అ ఎన్హెచ్చ్ పీడబ్ల్యుడి ఖమ్మం జిల్లా ఎపిఎం శారద మాట్లాడుతూ దివ్యాంగుల మానసిక పునరావస కేంద్రం కి ఫిజియోథెరపిస్టుని ఐడి స్పెషల్ ఎడ్యుకేషన్ స్పీచ్ థెరపీని నియమించి వారికి ఫిజియోథెరపీ చేయించడం మాటలు నేర్పడం మొదలగున యాక్టివిటీస్ చేయిస్తున్నామని చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తల్లిదండ్రులు మానసిక దివ్యాంగ పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి ఎస్కే జమీల బేగం, ప్రొఫెషనల్, ఫిజియోథెరపిస్టు స్వాతి ఐడి స్పెషల్ ఎడ్యుకేషన్, టి లక్ష్మణరావు , స్పీచ్ తెరపిస్టు ఏ నాగేశ్వరరావు ఎంఎం ఎస్ ఓబి అధ్యక్షులు షేక్ నస్రిన్ , శేఖర్ , నాగమ్మ నరసమ్మ దివ్యాంగులైన పిల్లలు వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# 13 మంది ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సన్మానం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శనివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 13 మంది ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. తొలుత భారత ప్రథమ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, ఎంఈఓ బి.చలపతిరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 13 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

**ఈనెల 10న ఉద్యోగులసభకు ఖమ్మం నుంచి పెద్దఎత్తున తరలిరావాలి**

**లక్ష మంది ఉద్యోగులతో సభ**

**టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు**



ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగుల న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ ఉద్యోగుల బహిరంగ సభను విజయవంతం చేయాలని టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఈనెల 10వ తారీఖున జరగనున్న ఉద్యోగుల సభకు మద్దతుగా టీజీఈ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో భారీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశం అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడారు.

**హైదరాబాద్ ఉద్యోగుల సభకు భారీగా హాజరు కావాలి మారం జగదీశ్వర్..**

జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, ఉద్యోగుల ఉద్యమాలకు ఖమ్మం జిల్లా ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యోగులే ఇప్పుడు తమ న్యాయమైన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. 206 ఉద్యోగ సంఘాలతో టీజీఈ జేఏసీ ఏర్పడిందని, ప్రతి సంఘం సొంత ఎజెండాతో కాకుండా ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగాలని సూచించారు. విడివిడిగా పోరాటాలు చేయడం వల్ల కంటే జేఏసీ ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా ఉద్యమిస్తేనే సమస్యలకు బలమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు.జేఏసీకి నాయకుడిగా నేను ఒక విమానాన్ని నడుపుతున్నాను. ఆ విమానంలో జేఏసీకి చెందిన ప్రతి ఉద్యోగి ఉన్నారు. ఆ విమానాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకు మీ అందరి సహకారం అవసరం" అని మారం జగదీశ్వర్ ఉద్యోగులను ఉద్దేశించి ఉత్సాహ పరిచారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, ఉద్యోగులు-ప్రభుత్వం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరుతాయని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పడం కొంచెం విడ్డూరంగా ఉంది. మొదటి తారీకు జీతం ఇవ్వడం అనేది ప్రభుత్వ బాధ్యత అని, ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే సభకు ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు అనుమతి విషయంలో ఏదైనా సమస్య ఎదురైనా శాంతియుతంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని, వారు ఎక్కడ ఉంటే అక్కడ కలిసి తమ గోడును వినిపిస్తామని చెప్పారు. "ముఖ్యమంత్రి గారే మా తల్లి, మా తండ్రి. మా సమస్యలు, మా గోడు ఆయనకే వినిపిస్తాం" అని అన్నారు...ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.12 వేల కోట్ల బకాయిలను జేఏసీ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం చెల్లించడం సంతోషకరమన్నారు. హెల్త్ కార్డులు అందించడం కూడా స్వాగతించదగిన చర్యేనని, అయితే కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు సక్రమంగా స్పందించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని హెల్త్ కార్డుల ద్వారా ఉద్యోగులు మెరుగైన వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ స్వయంగా పాటలు పాడుతూ ఉద్యోగులను ఉత్సాహపరిచారు. ఉద్యోగులు, సంఘాల నాయకులు పెద్దఎత్తున స్పందించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...పీఆర్సీ వెంటనే ఇవ్వాలి.. పెండింగ్ డీఏలు విడుదల చేయాలిఏలూరి..టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఖమ్మం ఉద్యమాల గుమ్మం. ఖమ్మం జిల్లా ఉద్యోగులకు ఉద్యమాలు కొత్త కాదు" అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఖమ్మం జిల్లా ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.జేఏసీ ప్రకటించిన 64 డిమాండ్లలో అనేకం ప్రభుత్వం పరిష్కరించిందని, ఇంకా మిగిలిన ప్రధాన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర నాయకులు కో కన్వీనర్ చావా రవి,వెంకట్ రెడ్డి, సదానందం, దామోదర్ రెడ్డిజేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జేఏసీ చైర్మన్ అమరనేని రామారావు కన్వీనర్ వెంకట పుల్లయ్య టిఎన్జీవో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య ,కొనిదెన శ్రీనివాస్, మోదుగు వేలాద్రి, తాళ్లూరి శ్రీకాంత్, పారుపల్లి నాగేశ్వరావు, దుర్గా భవాని, రంజాన్,కట్టా శేఖర్,రంగారావు, విజయ్,సుబ్బయ్య, తాళ్లూరి వేణు, కల్యాణపు నాగేశ్వరావు, గోపీచంద్, ఎలమద్ది వెంకటేశ్వర్లు, పరిష పుల్లయ్య, వెంకటపతి రాజు,హరికృష్ణ కోణార్, కొమరగిరి దుర్గాప్రసాద్, జెడ్ఎస్ జైపాల్, ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, అస్లాం, విజయ, రాధికా రెడ్డి, కోమలి, మున్సిపల్ సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరైన ఈ సన్నాహక సమావేశం విజయవంతంగా జరిగింది.

# క్రీడా మైదానంలో పీఓ రాహుల్ సందడి



**బ్యాట్.. బంతితో ఉద్యోగుల్లో ఉత్సాహం నింపిన ఐటీడీఏ పీఓ**

**రుద్రంపూర్‌లో ఉద్యోగులు-మీడియా మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్**



కొత్తగూడెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ శనివారం రాత్రి సందడిగా మారింది. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులు కొద్దిసేపు ఒత్తిడిని పక్కనపెట్టి క్రీడా మైదానంలో ఉత్సాహంగా గడి పారు. ఐటీడీఏ భద్రాచలం ఉద్యోగులు, మీడి యా ప్రతినిధుల మధ్య జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ మ్యాచ్‌కు ఐటీడీఏ పీఓ రాహుల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మ్యాచ్ ప్రారంభం నుంచి చివరి వరకు మైదానంలోనే ఉంటూ క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఆయన, స్వయంగా బ్యాట్, బంతి అందుకుని క్రీడాకా రుల్లో మరింత జోష్ నింపారు. తన బ్యాటింగ్, బౌలింగ్‌తో ఆకట్టుకోవడంతో మైదానంలో సందడి నెలకొంది. అధికారి హోదాను పక్కనపెట్టి క్రీడాకారులతో కలిసిపోయి స్నేహ పూర్వకంగా మ్యాచ్‌లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. "పీఓ స్థాయి అధికారి తమతో కలిసి సాధారణ క్రీడాకారుడిలా మైదానంలో ఆడటం చాలా ఆనందంగా ఉంది. ఆయన ఇచ్చిన ప్రోత్సాహం మాలో మరింత ఉత్సాహాన్ని నింపింది" అంటూ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ.. ఉద్యోగ విధి నిర్వహ ణలో ప్రతిరోజూ ఏదో ఒక ఒత్తిడి, టెన్షన్ ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో కొద్దిసేపైనా క్రీడల్లో పాల్గొనడం శారీరక, మానసిక ఉల్లా సాన్ని కలిగిస్తుందని అన్నారు. ఉద్యోగులు, మీడి యా ప్రతినిధులు స్నేహపూర్వక వాతావరణంలో కలిసి క్రీడల్లో పాల్గొనడం మంచి అనుభూ తినిచ్చిందని తెలిపారు. మ్యాచ్‌లో భద్రాచలం జట్టు ఘనవిజయం సాధించగా, ఇరు జట్ల క్రీడాకారులు పరస్పరం అభినందించుకున్నారు. పీఓ రాహుల్ స్వయంగా మైదానంలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించడం ఈ స్నేహ పూర్వక మ్యాచ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నూతన బొడ్రాయి-ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం





**కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు**

ఇల్లందు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం సుభాష్‌నగర్ గ్రామపం చాయ తీలో నూతనంగా ప్రతిష్ఠిస్తున్న బొడ్రాయి (నాభిశీల), ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలి కారు. అనంతరం వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తుల అన్న ప్రసాద వితరణను ఎమ్మెల్యే కోరం కనకయ్య దంప తుల చేతుల మీదుగా ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి మహో త్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, సర్పంచ్ వల్లాల మంగమ్మ- నర్స య్య, నాయకులు వడియాల చిట్టిబాబు,రాంచంద్రు, అల్లాడి నర్సింహారావు, సొసైటీ డైరెక్టర్ కునుసోత్ రాము, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, తాటి భిక్షం, శ్రీను, దండుగుల శివ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి వితరణ



అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త

స్థానిక "అమ్మ సేవా సదనానికి" ఆంధ్రప్రదేశ్‌కి చెంది న కూరం ప్రసాద్ గ్యాస్‌స్టౌతో పాటు కొన్ని స్టీల్ గిన్నెల కు వితర ణగా అందించారు. ఈయన జీలుగుమిల్లి ప్రభు త్వ వైద్యశాల లో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,ఈ వృద్ధాశ్రమం ఎందరో అభాగ్యులకు వారి జీవితచరమాంకంలో మన శ్శాంతితో జీవించే విశేషసేవలందిస్తున్నదని కొనియా డారు. ఈ మానవత్వానికి వెలకట్టలేమని.,దివంగత వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ స్థాపించిన ఈ దేవాలయం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిం దన్నారు. ఆమె భౌతికంగా మన మధ్యన లేకున్నా సమాజం ఎన్నటికీ మరచి పోదన్నారు. ఐతే ఇంతటి మహోన్నత ఆశయంతో పనిచేస్తున్న ఈ పవిత్ర ప్రాంగణంలో కొన్ని మౌలిక వసతుల కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చినందున., మదర్‌థెరిస్సా వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం నాడు తాను కొన్ని వస్తువులను అందించానని చెప్పారు. ఇదే విధంగా ఎప్పుడు ఏది అవసరమైనా తనవంతు సాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

# లోప భూయిష్టంగా మారిన విద్యార్థుల పర్యవేక్షణ

**విద్యార్థుల సంఖ్య తగ్గినా మారని వార్డెన్ తీరు**

**మెనూకు బదులు పప్పు-**

**ఆలుగడ్డ కూర- మజ్జిగ విద్యార్థుల హాజరు పై**

**పలు అనుమానాలు**

, కారేపల్లి: సెప్టెంబర్ 5 ప్రభాతవార్త





ప్రభుత్వాలు విద్యార్థులకు నాణ్యమైన క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన నినో విధానాన్ని ప్రవేశపెట్టి నిరుపేద గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాల్సిన తాపత్రయ పడుతుంటే వసతి గృహాల నిర్వహించే వార్డెన్ల తీరు మారకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నాయి అనడానికి నిదర్శనం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల. వివరాల్లోకెళ్తే సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెనూ అమలు,విద్యార్థుల హాజరు, పై పలు అనుమానాలు కలుగుతున్నాయిపాఠశాలలో మొత్తం80 మంది విద్యార్థులు ఉండగా శనివారం సుమారు 30 మంది మాత్రమే పాఠశాలలో ఉన్నారని మిగతా విద్యార్థులు ఇంటి దగ్గర ఉన్న ఆబ్సెంట్ పెట్టలేదని వచ్చిన విద్యార్థుల హాజరు కూడా వేసుకోవడం నెలకు ఒకసారి హాజరు వేసి అందరికీ ఫుల్ ప్రెసెంట్ పెట్టి ఇంతమందికి భోజనం అందిస్తున్నామని బిల్లు నొక్కేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కామన్ మెనూ ప్రకారం శనివారం ఉదయం పొంగల్ రైస్, మిల్క్ విత్ బూస్ట్, తరువాత బనానా, వాటర్ మిలన్, సపోటా, మధ్యాహ్నం భోజనంలో రైస్ బెండకాయ కర్రీ, నెయ్యి, రసం పెరుగు, బాయిల్డ్ టమాటా ఎగ్గ కర్రీ, ఉండాలి అయితే రేలకాయలపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తమకు అందుతున్న భోజనం మాత్రం అందుకు భిన్నంగా ఉందని విద్యార్థులు ఆరోపించారు.పప్పు, ఆలుగడ్డ కూర, పెరుగు, పులుసుతోనే భోజనం సరిపెడుతున్నారని వారు వాపోయారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూను బోర్డుపై ప్రదర్శించినా.ఆ మెనూ ప్రకారం వంట చేయకపోతే ఆ బోర్డు ఎందుకని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు విలేకరుల ముందే విద్యార్థుల ఆవేద నతమ సమస్యలను పాఠశాల పరిధిలో చెప్పినా పట్టించుకోవడం లేదని, బయటకు చెబితే ఇబ్బందులుఎదురవుతాయని కొంతమంది ఉపాధ్యాయులు హెచ్చరిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. ఇక తమకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పుకునేందుకు విద్యార్థులే పాఠశాల నుంచి బయటకు వచ్చి అక్కడికి వచ్చిన విలేకరుల ముందు కన్నీటి పర్యంతమై తమ బాధను చిన్నారులు వెళ్లబోసుకోవడం కలచివేసే అంశంగామారింది.చదువుకోవాల్సిన వయసులో తమ భోజనం, వసతి, పర్యవేక్షణ కోసం మీడియా ముందు మొరపెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు మామూలు మత్తులో ఉండడంతో విద్యార్థులను పట్టించుకునే వారు లేరని విద్యార్థి తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు అవార్డులు అందుతున్న వేళ..మరోవైపు విద్యార్థులు మాత్రం పాఠశాలలో తమను పట్టించుకునేవారు లేరని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.విద్యార్థుల ఆరోపణల ప్రకారం, పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు అవార్డుల కార్యక్రమానికి వెళ్లడంతో విద్యార్థుల పర్యవేక్షణ మరింత లోపించిందని చెబుతున్నారు.ఉపాధ్యాయుల గైర్హాజరీతో సమీప ప్రాంతము జైత్రం తండా గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం పూట వారిని పర్యవేక్షించే ఉపాధ్యాయులు లేకపోవడంతో కాలిబాటన ఇంటి బాట పట్టారు. ఇంటికి వెళ్లే క్రమంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో ప్రతిరోజూ విద్యార్థుల వాస్తవ హాజరు నమోదు చేయకుండా.. నెలకు ఒకసారి విద్యార్థులంతా హాజరైనట్లు నమోదు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. గతంలోనూ ఓ వార్డెన్ ఉన్నప్పుడు విద్యాశాఖకు ఇచ్చిన విద్యార్థుల సంఖ్య ఒకటైతే ఐటీడీఏ శాఖకు బిల్లు కోసం ఇచ్చిన సంఖ్య వేరుగా ఉండడంతో అప్పుడు ప్రత్యేక కథనాలు రాసినప్పటికీ ఉన్నతాధికారులు మామూలు తీసుకొని చర్యలు తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న ఐటీడీఏ పిఓ కు ఉన్నతాధికారులు తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నారని విద్యార్థి సంఘ నాయకుల్లో ఆరోపిస్తున్నారు.హాజరు రిజిస్టర్, వంట సరుకుల వినియోగం, విద్యార్థుల సంఖ్య, మెనూ అమలు, రోజువారీ పర్యవేక్షణ రికార్డులను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అద్దె భవనంలో పంచాయతీ కార్యాలయం

**నూతన కార్యాలయం కోసం గ్రామస్తులు నిరీక్ష ణ**



కారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగించవద్దని ప్రభుత్వాలకు సంబంధించిన భవనాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన నేటికీ చిన్న గ్రామ పంచాయతీల పరిస్థితి లో ఎలాంటి మార్పు లేదు. శిథిలావస్థకు చేరుకొని కూలిపోయే స్థితిలో ఉన్న భవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతూ సిబ్బంది విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .సింగరేణి మండలం లో 16 పంచాయతీ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టగా బజ్జ తండా పాత కమలాపురంగుట్ట కింద గుంపు గుంపెళ్ళగూడెం నాను నగర్ తండా గ్రామపంచాయతీల నిర్మాణాలు పూర్తయిన బిల్లులు రాకపోవడంతో గత కొన్ని నెలలుగా అర్ధాంతరంగానే ఆగిపోయాయి. సింగరేణి మండలం జైత్రం తండా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. ఈ పంచాయతీకి సంబంధించి ఐటీడీఏ ద్వారా పంచాయితీ కార్యాలయానికి స్థలం ఉండి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరైన నిర్మించడానికి కాంట్రాక్టర్ ఎవరు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభించలేదు. ఎన్నో సంవత్సరాలుగా ప్రస్తుతం నడుస్తున్న అద్దె భవనంలోనే కార్యాలయం పనిచేస్తుంది. స్లాబ్ పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో పాలకవర్గం అధికారంలో ఉన్న ఆ గదిలో కూర్చునేందుకు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు బ్లీచింగ్ పౌడర్ స్టేషనరీ సామాన్లతో నిండిపోయి కూర్చొని పనులు చేసుకుందామన్న సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయ భవనాన్ని వేరేచోటకు మార్చడంతో పాటు నూతన పంచాయతీ కార్యాలయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు సీఎం, మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**విలేకరుల సమావేశంలో**

**మండల కాంగ్రెస్ నాయకులు**

కారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను వంటావార్పు కార్యక్రమంలో దూషించిన బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సూధన్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మండల నాయకులు హెచ్చరించారు. కారేపల్లి లో గల వైయస్సార్ గాడ్ అయినందు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లి క్రాస్ రోడ్డులో టిఆర్ఎస్ పార్టీ వంటావార్పు పేరుతో సభ ఏర్పాటు చేసి, ఖికాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుఖి అంటూ అబద్ధాలు వల్లే వేస్తూ, సీఎం రేవంత్ రెడ్డిని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులను ఇష్టానుసారంగా దూషించటం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సంతోషంగా ఉన్నారని, బి ఆర్ఎస్ పార్టీ వాళ్లు పని కట్టుకొని ఒకే ఊరు నుంచి కూలికి వెళ్లే మహిళలను బలవంతంగా తీసుకువచ్చి సభలో కూర్చోబెట్టి కాంగ్రెస్పై దూషణకు దిగారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు తీన్మార్ ఖాన్ ఏం కాదు అని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూడలేక.. టిఆర్ఎస్ పార్టీ వాళ్లకి కండ్లమంట ఎక్కువైందని, కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు అర్థరహితమని, , దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని. సవాల్ చేశారు.సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నాయకత్వంలో రూ.300 కోట్ల అభివృద్ధి జరిగిందని, పంచాయతీరాజ్ నిధుల నుంచి 230 పనులకు గాను, సీసీ రోడ్లు , అంగన్వాడి భవనాలు , గ్రామపంచాయతీ భవనాలు వంటి అభివృద్ధి పనులకు గాను, రూ. 24.50 కోట్లు, 2,400 రేషన్ కార్డులు, గాంధీనగర్లో పీహెచ్సీ భవన నిర్మాణానికి రూ .2 కోట్లు నిధుల మంజూరు, తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ .2 కోట్లు నిధులు మంజూరు ,మాదారంలో విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు, గుట్ట కింద గుంపులో రూ .9 కోట్ల నిధులతో గోదాం నిర్మాణం, 500 ఇందిరమ్మ ఇండ్లు, ఈ ఏడాది మండలంలో రైతుల వద్ద నుంచి 50 వేల క్వింటాళ్ల మొక్కజొన్న పంటను ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 కొనటం, ఇలా చెప్పుకుంటూ పోతే, ఒక్క కారేపల్లి మండలంలోనే వందల కోట్ల అభివృద్ధి జరిగిందని, ఇవేమీ టిఆర్ఎస్ నాయకులకు కండ్లకు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉందని, మరి టిఆర్ఎస్ పార్టీ వాళ్లు సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. ఇప్పటికైనా కండ్లమంట తగ్గించుకొని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించాలని వారు కోరారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన దూషణ వెనక్కి తీసుకోవాలని, బహిరంగంగా సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్, భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హీరాలాల్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, సురపు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బోళ్ల రమేష్, ఎండి అనీఫ్, ఆదర్ల రాములు, సర్పంచ్ మోతీ వీరస్వామి, సర్పంచ్ దండు ప్రవీణ్, కడియాల సుధాకర్, వాంకుడోత్ గాంధీ, మజీద్ భాష, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావుకు పలువురు నివాళులు.



ఏన్కూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

:మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్సన్నపల్లి నాగేశ్వరరావుకు ప లువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నివాళులర్పించారు.విస్సన్నపల్లి నాగేశ్వరరావు గత వారం రోజుల క్రి తం ద్విచక్ర వాహనంపై నుండి క్రింద పడటంతో తలకు గాయాలయ్యాయి.ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స చెందుతూ విసన్నపల్లి నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు..వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్..నాగేశ్వరరావు మృతదేహాని సందర్శించి..పూలమాలలు వేసి నివాళులర్పించి..పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పారు.అనంతరం మృ తుని కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.విస్సన్నపల్లి నాగేశ్వర రావుకు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యాలాలు నాయక్,నాయకులు వీరు నాయక్,పూర్ణకంటి మైసవరావు,గుర్రం రవి,కనిశెట్టి వెంకన్న,అజ్మీర సురేష్,తంబళ్ల సా మేలు,నిమ్మల నాగేశ్వరరావు,మొగిలి నాగరాజు, నిమ్మల నరేందర్,అయోధ్య,నన్నే ఖాన్,తదితరులు నివాళుల ర్పించారు.

# ఇల్లందు ఏరియాలో డైరెక్టర్ పి పి కె. వెంకటేశ్వర్లు పర్యటన

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స ప్లానింగ్) శ్రీ కె. వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. ముందుగా జి.ఎం. కార్యాలయంలో జి.ఎం. శ్రీ వి. కృష్ణయ్య మరియు ఇతర ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెకె



ఓ.సి.-పూసపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు ప్రాజెక్టుకు సంబంధించిన పనులు, సర్వేలు, భూసేకరణ, అనుమతులు, పర్యావరణ అంశాలు తదితర ప్రక్రియల పురోగతిని సమీక్షించారు. జెకె ఓ.సి.కి సంబంధించిన మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. మ్యాప్‌లోని వివిధ ప్రాంతాలు, సర్వే వివరాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి



జెకె ఓ.సి -పూసపల్లి ప్రాంతాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను దగ్గరుండి పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి, ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. నూతన జెకె ఓసి ప్రాజెక్టు సంబంధించిన పనులను వేగవంతం చేసి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసి ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. జెకె ఓసి ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను సమన్వయంతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరగా ప్రారంభించే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని డైరెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రొంపేడ్-1 ఇంక్లైన్ ప్రాంతాన్ని సందర్శించిన డైరెక్టర్ (ప్రాజెక్టు ప్లానింగ్), అక్కడి మైనింగ్ 1889 సం,, ప్రారంబించి ప్రాంతాన్ని పరిశీలించారు. ఇల్లందు ఏరియాలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైన ప్రాంతాన్ని పరిశీలిస్తూ, ఆ ప్రాంతానికి సంబంధించిన చారిత్రక మరియు ప్రస్తుత పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయలక్ష్మి నగర్ ప్రాంతాన్ని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఆయా



ప్రాంతాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ ఎస్.ఓ. టు జి.ఎం. శ్రీ రామదాసు, జెకె ఓ.సి. పి.ఓ. శ్రీ జాకీర్ హుస్సేన్, కె.ఓ.సి.పి. పి.ఓ. శ్రీ మాధవరావు, డి.జి.ఎం. (సివిల్) శ్రీ రవికుమార్, శ్రీ నాగరాజు నాయక్, శ్రీ ప్రభాకర్, సర్వే ఆఫీసర్ శ్రీ రామ్మూర్తి, పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, అధికారి శ్రీ శివ వీరకుమార్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ శ్రీ సతీష్ కుమార్, ఎంపీటీసీ, సెక్యూరిటీ అధికారి శ్రీ ఆరం వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పూజల్లో ఎమ్మెల్యే కనకయ్య దంపతులు

**ఇల్లందు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం సుభాష్‌నగర్ గ్రామపంచాయతీలో నూతనంగా ప్రతిష్ఠిస్తున్న బొడ్రాయి (నాభిశీల), ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ



సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తుల అన్నప్రసాద వితరణను ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్



బానోత్ రాంబాబు, సర్పంచ్ వల్లాల మంగమ్మ-నర్సయ్య, నాయకులు వడియాల చిట్టిబాబు, రాంచంద్రు, అల్లాడి నర్సింహారావు, సొసైటీ డైరెక్టర్ కునుసోత్ రాము, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, తాటి భిక్షం, శ్రీను, దండుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల ఆస్పత్రిలో ఒక్క సిబ్బందేనా?

## ఎమ్మెల్యే పాయం ఆగ్రహం.

**.పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 05.**

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మండలంలో పర్యటించారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



అందుతున్నాయా? ఆస్పత్రిలో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా? అందుబాటులో ఉన్న మందులు, వైద్య సదుపాయాలు ఎలా ఉన్నా



యి? అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. ఆస్పత్రిలో కేవలం ఒకే ఒక్క సిబ్బంది ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోతే ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని అధికారులను ప్రశ్నించారు. .వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పాయం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి గౌరవంగా, బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చిన్నపాటి ఆరోగ్య సమస్యలకైనా ప్రభుత్వ ఆస్పత్రులపైనే ఆధారపడుతున్నారని, అలాంటి సమయంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. .వైద్య సేవల్లో లోపాలు ఉన్నట్లు తన దృష్టికి వస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే పాయం చేసిన ఆకస్మిక తనిఖీతో వైద్య సిబ్బందిలో చర్చకు దారితీసింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది హాజరుపై ఎమ్మెల్యే నేరుగా దృష్టి సారించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, బోడ రమేష్, స్థానిక సర్పంచ్ అలివేలు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 05 :**

మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బండారుగూడెం యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రితో పాటు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ.. నవ సమాజ రూపశిల్పులైన ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ముఖ్య నాయకులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథ గుప్తా, చిత్తలూరి రమేష్ బాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, సముద్రాల కిషోర్, సుగ్గల సూర్యం, కొల్లూరి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో ప్రాంతంలోని విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారికి జ్ఞానంతో పాటు మంచి విలువలు, సంస్కారాలను అందించే ఉపాధ్యాయులే నిజమైన మార్గదర్శకులని కొనియాడారు. ఎంఈఓ స్వర్ణ జ్యోతి, జూనియర్ కాలేజ్ లెక్చరర్లు చల్ల పద్మా వతి, చెక్క శ్రీదేవి, రామానుజవరం పిజిహెచ్‌ఎం పి.యశోద, కూనవరం యుపిఎస్ హెచ్‌ఎం ఎస్ కే . మీరా హుస్సేన్, హెచ్‌ఎంలు పి.స్వరూపారాణి, ఎం.అరుణ, బండారు హేమాద్రి, బాల వెలుగు ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి లను లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య, సెక్రటరీ కత్తి రాము, ట్రెజరర్ యాదగిరి, చార్టర్ ప్రెసిడెంట్ హరిబాబు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, రాంబాబు, నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 05.**



మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ కొమరం నాగయ్య శనివారం రైతువేదికలో ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ సంకీర్త్ పాల్గొని మాట్లాడుతూ కృతజ్ఞతకు మించిన గురుదక్షిణ లేదన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, జీవితానికి సార్థకతను, మంచి ప్రవర్తనను అందిం చేది గురువేనన్నారు. ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ నవసమాజ నిర్మా ణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. మండలంలోని జెడ్పీహెచ్ ఎస్, మినీ గురుకులం, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలకు చెందిన సీనియర్ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్జీటీలు, సీఆర్పీలు, సీఆర్డీలతో కలిపి 22 మందిని సన్మానించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, డి.రామిరెడ్డి, రాంగోపాల్, బాబూరావు, ముత్తయ్య, సీతారాములు, పీడీ వీరన్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను రద్దుచేయండి

**కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**

ఆల్ ఇండియా కిసాన్ రైతు మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని,ప్రజా సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. మండలంలో దెబ్బతిని ప్రమాద భరితంగా ఉన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బాలకృష్ణ విజయ నాగభూషణం, అంబటి శ్రీనివాస్ రెడ్డి,బాదావత్ శ్రీను,ఆమంచి అంజయ్య, మండల కమిటీ సభ్యులు అడప ఉపేందర్,ఏర్పుల శాంతయ్య,లావుడియా బా వుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా కోట ఫ్రాన్సిస్.

**వైరా సెప్టెంబర్ 05 (ప్రభాత వార్త)**

జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో తల్లాడ మండలానికి చెందిన కోట ఫ్రాన్సిస్ చోటు దక్కించుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్ సమక్షంలో ఫ్రాన్సిస్ ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కోట ఫ్రాన్సిస్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడి గా ఎంపిక చేసిన జిల్లా అధికారులకు, విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్కు, తోటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**

జోగ్గూడెం గ్రామానికి చెందిన జర్పుల నాగేశ్వరరావు గిరిజన ఆశ్రమ పాఠశాల లోనే విద్యాబుద్ధులు నేర్చుకొని,తాను చదువుకు న్న పాఠశాలకే ఉపాధ్యాయుడిగా నియమితులై అక్కడే ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు, ఏన్కూరు మండలం మూలపోచారం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి, ఐటీడీఏ పాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ప్రతి విద్యార్థి నా సబ్జెక్టులో మంచి మార్కులు సాధించడంతో పాటు పాఠ శాలకు 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయడం నాకు ఎంతో సంతృప్తినిస్తోందని అన్నారు. నాగేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించనుండటంపై గిరిజన ప్రధానోపాధ్యాయులు, స్వగ్రామమైన జోగ్గూడెం సర్పంచ్,గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు

## సపావట్ కిషన్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

**కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

టేకుల తండ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ శనివారం రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నా రు. పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ను అందించినందుకు,విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశపరచడం, గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవడం,జిల్లా స్థాయి ఉద్దీపకము టాలెంట్ టెస్ట్ నిర్వహించడం లాంటి విషయాలను పరిగణలో తీసుకొని కిషన్ కు అవార్డును అందజేశారు కిషన్ అవార్డు అందుకోవడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది.

## యువకుడు దుర్మరణం..

**కొణిజర్ల సెప్టెంబర్ 05 ప్రభాత వార్త:**

బతుకుదెరువు కోసం రాష్ట్రాలు, జిల్లాలు దాటి పనిచేసుకొని తిరుగు పయనమవుతున్న, రెక్కాడితేనే గాని డొక్కాడని ఓ యువ కూలీ" ని.. ఓ కారు"రూపంలో వెనుకనుండి బలంగా గుద్ది ఈడ్చుకెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలి, రోడ్డుపై విగత జీవుడిగా పడి, క్షణాల్లో ఆకూలీ" బతుకంతా గాల్లో కలిపి చిదిమేసిన హృదయ విదారక ఘోర దుర్ఘటన కొణిజర్ల సమీపంలో ఖమ్మం వైరా జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు ,పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన మల్ల మురళీకృష్ణ (31) తన స్నేహితుడు శివ కుమార్ తో కలిసి ఓ రైస్ మిల్లు రిపేరు పని నిమిత్తం వియం బంజర్ వచ్చి , పని ముగించుకొని, తిరుగు ప్రయాణంలో అదే ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యలో కొనిజర్ల దాటుతుండగా వైరా వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న టీజీ 04 బిప 0997 నంబరు జల కారు అతి వేగంగా వచ్చి ఎదురుగా వెళ్తున్న బైక్ ను వెనుకనుండి బలంగా ఢీకొట్టి ఈడ్చుకెళ్లడంతో.. బైక్ నడుపుతున్న మురళీ కృష్ణకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, వెనకాల కూర్చున్న శివకుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన క్షణాల్లో జరిగిపోవ దంతో అటుగా వెళుతున్న ప్రయాణికులను కూడా ఆశ్చర్యానికి గురిచే యడమే, కాకుండా, ఎంత వేగంతో కారు"ని నడుపుకుంటూ వచ్చి గుద్దితే ఇలా క్షణాల్లో యువకుడిని దుర్మరణం పాలు చేసి చిదిమేసిందని, కారులో ఎయిర్ బ్యాగు కూడా ఓపెన్ అయిపోయిందని వాపోయి.. బరువెక్కిన హృద యాలతో వెనుదిరిగారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు . _ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సూరజ్ తెలిపారు.

## జీఎం కార్యాలయం ఎదుట టీయూసీఐ ధర్నా



**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు జీఎం కార్యాలయం గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఏరియా అధ్యక్షుడు పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకుబ్ షావలి, జిల్లా సహాయ కార్యదర్శి బానోతు రాంసింగ్ పాల్గొన్నారు. కార్మికుల నుంచి 2025-26 సంవత్సరానికి కట్ చేసిన సీఎం పీఎఫ్ లెక్కలు వెల్లడించాలని, ఈఎస్ఐ ద్వారా కార్మికుల కుటుంబాలకు వైద్యం అందించాలని, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్లుగా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల నుంచి కట్ చేస్తున్న సీఎం పీఎఫ్ను కార్మికుల ఖాతాల్లో జమ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకుడు వేముల గురునాథం, కార్మికులు శ్రీను, తరుణ్, జమున, గంగ, సైదా, మన్నెమ్మ, అరుణ, మల్లయ్య, జగదీష్, ఉపేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటు మిస్ కాకుండా ఉండేందుకే హియరింగ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. శనివారం కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హియరింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్క ఓటు మిస్ కాకుండా ఉండాలనే ఎన్నికల సంఘం ప్రత్యేక హియరింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతీ ఒక్కరూ హియరింగ్ లో పాల్గొని ధృవపత్రాలు అందించాలని సూచించారు. హియరింగ్ లో ఓటర్లు అందించిన పత్రాల ఆధారంగా వచ్చే ఓటరు జాబితా లో వారి పేర్లు వస్తాయన్నారు. అందుకే ఎవరూ కూడ నిర్లక్ష్యం చేయకుండా వారికి ఇచ్చిన సమయం కు హియరింగ్ కు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, బిఎల్ఓ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ పరమాత్మ పల్లకి ఊరేగింపు

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 05**

తిరుమలాయపాలెంలో శ్రీ కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని శ్రీకృష్ణ పరమాత్మ పల్లకి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు తిరుమలాయపాలెం పురవీధులు శ్రీకృష్ణ పరమాత్మ నామస్మరణతో మారుమోగాయి ఈ కార్యక్రమంలో ఖమ్మం శాఖ అధ్యక్షులు సత్యం ఉపాధ్యక్షులు ఉమేష్ నిర్వాహకులు సుజాత కోదాడ,తొర్రూరు, గుండెపుడి కమిటీల అధ్యక్షులు మిగతా సభ్యులు ఖమ్మం కమిటీ సభ్యులు విజయ, బ్రహ్మచారి, కవిత , ప్రకాష్,భవాని , ఉపేందర్, శారద,విజిత, సురేష్, కల్పన,సాయి ,దీక్షిత్ కృష్ణ, అఖిల్, ప్రహర్షిని, వాణి , భరత్, సూర్య, అశ్విత్, హర్షిత, పల్లవి,ఆరోణ్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో బీఆర్ఎస్ యూత్ భారీ ప్రదర్శన



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదనిబీ ఆర్ ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువజన విభాగం నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీ ఆర్ ఎస్ పిలుపునిచ్చిన పోరుబాటలో భాగంగా శనివారం మణుగూరులో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్లకార్డులతో నిరుద్యోగులతో కలిసి యువజన నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం మణుగూరు తహశీల్దర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, పినపాక మండలాల బీ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు బోశెట్టి రవి ప్రసాద్, గుర్రం సృజన్, గద్దల రామకృష్ణ, గుడ్ల రంజిత్ కుమార్, చెన్న కేశవులు, జిల్లా నాయకులు పద్దం శ్రీనివాస్, ఆవుల శ్రీను, జక్కం రంజిత్, సూర్యం, నజీర్ సోను, చల్లా రాజేష్, పవన్, దేగల సంపత్, బాజీ, బోశెట్టి దీపక్, సతీష్, సాధనపల్లి లక్ష్మీనారాయణ, విద్యార్థులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**మణుగూరు , ప్రభాతవార్త, సెప్టెంబర్05:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని, కేసీఆర్ను రాజీనామా చేయాలని చెప్పే స్థాయి స్థానిక ఎమ్మెల్యే పాయంకు, కాంగ్రెస్ నాయకులకు లేదని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మణుగూరు పట్టణం లోని వేణు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా బీఆర్ఎస్పై తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎలా ప్రజల మధ్యలో తిరుగుతున్నారని, ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. అసలు మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించకుండానే రూ. 18 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పడం సరికాదన్నారు. ఉచిత కరెంట్ అనేది ఒక బోగస్ స్కీమ్ అని, కేవలం నెల రోజుల్లోనే బిల్లు తీయాల్సి ఉన్నా... 35 రోజులు దాటిన తర్వాత బిల్లు తీసి, 200 యూనిట్ల ఉచిత కరెంట్ సౌకర్యాన్ని ప్రజలు కోల్పోయే విధంగా చేస్తున్నారని విమర్శించారు. అసలు మీరు చెప్పిన మాటలకు, చేసే పనులకు ఏమైనా పొంతన ఉందా అని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి చేస్తే... ఇప్పుడు మీరు వచ్చి పూర్తిగా నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దారుణాలకు పాల్పడే మీరు కేసీఆర్ను విమర్శించడం సరికాదని, ఏదైనా మాట్లాడే ముందే ముందు వెనుక చూసుకొని మాట్లాడాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంప్

### 50 మందికి వైద్య సేవలు

సుజాతనగర్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.



సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (శిబిది) కేఎల్ఆర్ (రీలిళి) గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 50 మంది రోగులకు వైద్య నిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, ఫిజియోథెరపీ చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ సంస్థల ఫిజియోథెరపీ నిపుణులు డాక్టర్ డేవిడ్ సునీల్ (లీశిగి కార్డియో), డాక్టర్ ప్రియాంక (లీశిగి ఆర్థోపెడిక్) హాజరై కీళ్ల నొప్పులు, నరాల బలహీనత, గుండె సంబంధిత మరియు ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న రోగులను పరిశీలించారు. బాధితులకు అవసరమైన వ్యాయామ పద్ధతులను, ఫిజియోథెరపీ మెళకువలను సూచించారు. ఈ కార్యక్రమంలో శిబిది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, కేఎల్ఆర్ ఇన్స్టిట్యూషన్స్ ఏఓ పుల్లారావు, హౌస్ సర్జన్ సుష్మిత, కేఎల్ఆర్ వైద్య బృందం మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు కొనియాడారు.

## ఇల్లు వస్తుందని ఎదురుచూపులు తొమ్మిదేళ్లుగా నిరీక్షణే!

### అసంపూర్తి 2బీహెచ్‌కే ఇళ్లతో పేద కుటుంబాల అవస్థలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

సొంతింటి కల నెరవేరుతుందని ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు పాత కొత్తగూడెం 2బీహెచ్‌కే ఇళ్ల ప్రాజెక్టు నిరాశే మిగిల్చిందని సమగ్ర అభివృద్ధి వేదిక (ళీతిజు) వ్యవస్థాపక అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ అన్నారు. తొమ్మిదేళ్లు గడిచినా నిర్మాణాలు పూర్తికాకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో శ్రీధర్ మాట్లాడుతూ.. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించినా ఇళ్లు మాత్రం పూర్తికాకుండా అసంపూర్తి నిర్మాణాలు, పిచ్చిచెట్ల మధ్య దర్శనమిస్తున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో లబ్ధిదారుల ఎంపికపై చూపిన శ్రద్ధ, ఇళ్ల నిర్మాణం పూర్తిచేయడంలో కనిపించడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ అంచనా రూ.43.884 కోట్లు, వర్కింగ్ ఎస్టిమేట్ రూ.31.07 కోట్లుగా ఉందని, ఈ రెండింటి మధ్య ఉన్న రూ.12.814 కోట్ల వ్యత్యాసంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు విడుదలైన రూ.17.563 కోట్ల నిధులు ఎలా ఖర్చయ్యాయో ప్రజలకు వెల్లడించాలన్నారు. నిర్మాణ జాప్యానికి కారణాలు, నిధుల వినియోగం, నిర్మాణ నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను వెంటనే కేటాయించి వారి సొంతింటి కలను నెరవేర్చాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘ జిల్లా కార్యదర్శి ఈజీఆర్ వెస్లీ, జిల్లా నాయకుడు ఎం. మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రీప్రైమరీ పాఠశాలలో మండల ఎంఈఓకు ఘన సన్మానం

పాల్వంచ,సెప్టెంబర్ 5,ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బసవతార కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రీప్రైమరీ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవతార కాలనీ సర్పంచ్ జరుపుల కాశమ్మ, ఉప సర్పంచ్ చల్ల భాగ్యమ్మ, వార్డు సభ్యురాలు వాణి విద్య, గ్రామ పెద్ద అంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి సింగ్, ఉపాధ్యాయురాలు అలివేలు, ప్రీప్రైమరీ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి కలిసి ఎంఈఓను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం విద్యాభివృద్ధికి ఎంఈఓ చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు.

## మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పాల్వంచ,సెప్టెంబర్ 5,ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాండురంగాపురం మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో ఆకట్టుకుంటూ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో సభికులను అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ జి.రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వంశీ మాట్లాడుతూ గురుశిష్యుల అనుబంధం విశిష్టమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువు పాత్ర అమూల్యమని వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు తమ అనుభవాలను, సందేశాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి గొప్పతనం, బాధ్యతలను తెలుసుకునే అవకాశం లభించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఉద్యోగార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్‌ను వితరణ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బ్రదర్ రాజు, చైర్మన్ పసుపులేటి వీరబాబు, స్కూల్ టీచర్ బి. తులసి ఆధ్వర్యంలో సుమారు రూ.6 వేల విలువైన రైటింగ్ ప్యాడ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజు, తులసి సేవలను అభినందిస్తూ సన్మానించారు. అలాగే గ్రంథాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గ్రంథపాలకులు ఎస్. లలితకుమారి, జి. మణిమృదులను సన్మానించారు. నిరుద్యోగులకు గ్రంథాలయం అందిస్తున్న సేవలను అభినందిస్తూ, మరింత మంది దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేపీఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కిషోర్, గ్రంథాలయ





## కొమరయ్య ఆశయాలే కార్మిక ఉద్యమానికి బాట

రుద్రంపూర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమనేత కొమరయ్య సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొమరయ్య 30వ వర్ధంతి సందర్భంగా శనివారం కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట కొమరయ్య విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు కార్మికులు అనుభవిస్తున్న పెన్షన్, బోనస్, ఉద్యోగ భద్రత వంటి హక్కులు కొమరయ్య వంటి నాయకుల సుదీర్ఘ పోరాట ఫలితమేనన్నారు. కార్మికుల భవిష్యత్ భద్రత కోసం పోరాడిన కొమరయ్యను కార్మికులు 'పెన్షన్ ప్రదాత'గా స్మరించుకుంటారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, పర్మినెంట్ ఉద్యోగాల కోసం కూడా కొమరయ్య పోరాడారని నాయకులు గుర్తుచేశారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఆర్ఎల్‌సీ సమక్షంలో కార్మికుల శ్రేయస్సు కోసం కుదిరిన అగ్రిమెంట్లపై కొన్ని సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు శేషయ్య, వీరస్వామి, జక్కుల గట్టయ్య, రమణమూర్తి, సుధాకర్, కత్తర్ల రాములు, క్రిస్టోఫర్, సామల రాము, ఎర్రగాని క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు దిశానిర్దేశం

### వ్యవసాయ అనుబంధ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ అధికారులు

పాల్వంచ, సెప్టెంబర్ 05,ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, పాల్వంచ క్లస్టర్ పరిధిలోని కొత్తూరు గ్రామం పేటచెరువు వద్ద ఆత్మ (వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ) ఆధ్వర్యంలో "వ్యవసాయంలో విభిన్న ఉపాధి అవకాశాలు" అంశంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారి జి.నరేష్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబురావు, మండల వ్యవసాయ అధికారి పి.శంభోశంకర్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై అవగాహన కల్పించారు. అలాగే వివిధ అంశాల నిపుణులు రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలపై వివరించారు. శిక్షణలో పాల్గొన్న రైతులకు మధ్యాహ్న భోజనంతో పాటు నోట్ పుస్తకాలు, కలాలను పంపిణీ చేశారు. అనంతరం శిక్షణపై రైతుల అభిప్రాయాలను సేకరించి, వారు నేర్చుకున్న అంశాలపై చిన్న పరీక్ష నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కొత్తూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా శిక్షణ పొందారు.



## మలేషియాలో నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు

**జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి.**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 05: (ప్రభాతవార్త)

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా తెలంగాణకు చెందిన అర్హత కలిగిన నైపుణ్యం, అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులకు మలేషియాలో నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మలేషియాలో నిర్మాణ రంగంలో వివిధ ఉద్యోగ విభాగాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, ఖమ్మం జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నిర్మాణ రంగంలో హెవీ వర్క్, ఫైప్ వెల్డర్, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులు, ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ వంటి ఉద్యోగ విభాగాల్లో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. హెవీ వర్క్ ఉద్యోగాలకు కష్టతరమైన, ప్రమాదకరమైన, క్లిష్టమైన పనులు చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఫైప్ వెల్డర్ ఉద్యోగానికి ఆమోదించబడిన వెల్డింగ్ పద్ధతుల ద్వారా పైపులను వెల్డింగ్ చేయగల నైపుణ్యం ఉండాలని, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులకు రీబార్‌ను కట్ చేయడం, బెండ్ చేయడం, ఫిక్స్ చేయడం వంటి పనుల్లో నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ ఉద్యోగానికి తవ్వకం, ట్రెంచింగ్, భూమి పనులను నిర్వహించగల నైపుణ్యం ఉండాలని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హత ఉద్యోగానికి అనుగుణంగా పదవ తరగతి, ఇంటర్, డిప్లొమా లేదా ఐటీఐ ఉత్తీర్ణత ఉండాలని పేర్కొన్నారు. వయోపరిమితి 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఫ్రెషర్స్‌కు నెలకు సుమారు 1,700 మలేషియా రింగిట్లు, భారత కరెన్సీలో సుమారు రూ. 40,298 వరకు జీతం లభిస్తుందని తెలిపారు. అనుభవం ఉన్న అభ్యర్థులకు నెలకు 1,800 నుంచి 2,000 మలేషియా రింగిట్లు, భారత కరెన్సీలో సుమారు రూ.42,668 నుంచి రూ.47,409 వరకు జీతం లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సూచించారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in ను సందర్శించాలని లేదా 08035524946 నంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పొదిల రవికుమార్ ను పరామర్శించిన కొండా దేవయ్య

ఖమ్మం అర్బన్,సెప్టెంబర్5(ప్రభాత వార్త)

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం ఖానాపురం గ్రామానికి వెళ్లి మున్నూరు కాపు సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త పొదిల దేవేంద్రనాథ్ చిత్రపటానికి మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రామసాని శ్రీనివాస నాయుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, సీనియర్ నాయకులు కనిశెట్టి నర్సయ్య, సముద్రాల శ్రీనివాసరావు, రాపర్తి శరత్, నాళం సతీష్, పసుపులేటి నాగేశ్వరావు, రామిశెట్టి విజేత, సి హెచ్ విప్లవ కుమార్, ఇ రామకృష్ణ, రాపర్తి అరవింద్ మరియు రాపర్తి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం వారి కుమారుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మున్నూరు కాపు నాయకులు పొదిల రవికుమార్ ను పరామర్శించి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.



## ముసాయిదా ఓటరు జాబితా లోని ఓటరు లు అందరూ తుది జాబితా లో వుండే లక్ష్యంగా చర్యలు

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్5: (ప్రభాతవార్త)



ముసాయిదా ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇఆర్ఓ లతో కలిసి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసుల జారీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. మాట్లాడుతూభారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు, మ్యాపింగ్ లేని, అనామలీస్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్ల తో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందని, ఇందులో 1,75,858 మంది మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీచేయనుండగా, ఇప్పటివరకు 1,75,841 నోటీసులు జనరేట్ చేసి, 1,32,817 మందికి నోటీసులు అందజేశామన్నారు. నోటీసుల ప్రకారం 14,680 మంది ఓటర్ల హియరింగ్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు. నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పేర్లు అసంబద్ధత వున్న వారు ధృవీకరణలు సమర్పించుకున్న, సంబంధిత బూత్ లెవల్ అధికారులు పంచనామా చేసి ధృవీకరిస్తారన్నారు. అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు. ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్ 6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తుది జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్సిసి సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎం.రమేష్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఐ(ఎం) ప్రతినిధి డి.తిరుపతి రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5 ప్రభాత వార్త:



శ్రీనివాస నగర్ గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించిన విధంగా ఉత్తమ విలువలతో, ఉత్తమ క్రమశిక్షణతో, ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాన్ని సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

ఖమ్మం అర్బన్,సెప్టెంబర్5(ప్రభాత వార్త )

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు కొండ బాల కర్ణాకర్, కేతినేని హరీష్, లు హాజరై ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ... రాధాకృష్ణన్ 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన విశిష్ట పండితులలో ఒకరిని, భారతీయ విద్యావేత్త, తత్వవేత్త రాజనీతిజ్ఞుడు. 1952 నుండి 1962 వరకు భారత ఉప రాష్ట్రపతిగా భారత రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెనుగొండ ఉపేందర్, కర్నాటి అశ్వినీ కుమార్, రావెళ్ల అనంతరామయ్య, వల్లగుండ్ల రమేష్, భద్రం గౌడ్, చింతనిపు నాగేశ్వరరావు, తాళ్లూరి నారాయణ, మల్లంపాటి లహరిన్, ఆర్ ప్రసాద్, బానోత్ శ్రీను, నరసింహారావు, శివ, తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన పిఎసిఎస్ చైర్మనులు

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 5:( ప్రభాతవార్త )

జిల్లాలో పదవీకాలం పూర్తయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (శితిదీల్)కు వెంటనే ఎన్నికలు నిర్వహించి, ప్రజాస్వామ్య పద్ధతిలో నూతన పాలకవర్గాలను ఎన్నుకోవాలని కోరుతూ టేకులపల్లి సహకార సంఘం చైర్మన్ బి. రెడ్డి నాగచంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా శితిదీల్ అధ్యక్షులు ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చెర్మన్ లు మాట్లాడుతూ, పదవీకాలం పూర్తయినప్పటికీ కొన్ని శితిదీల్‌లకు ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడం సరికాదని అన్నారు. ఎన్నికలను మరింత ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ..కొన్ని సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్లను నియమించే ప్రక్రియను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శితిదీల్‌లోని రైతు సభ్యులందరికీ తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కు ఉందని, అందువల్ల నామినేటెడ్ విధానానికి బదులుగా పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి చైర్మన్లు, పాలకవర్గాలను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని శితిదీల్ అధ్యక్షులు నాగుబండి శ్రీనివాసరావు, వీర మోహన్ రెడ్డి, చావా వేణు, గండ్ర సోమారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పి అంజయ్య, చెన్నయ్య, తస్నీరు సత్యనారాయణ, జె లక్ష్మణ్ నాయక్, లక్ష్మణరావు, దారా జయశ్రీ, బి వెంకటేశ్వర్లు, రమణయ్య, రైతులు తదితరులు పాల్గొని తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.



# మోడీ దిమాగి నక్సల్స్ అరాచకపు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పోరాడటమే

**విప్లవోద్యమ నాయకురాలు సీతక్క మార్గంలో పయనించాలి.**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు.**

ప్రభాత వార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 5.



నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల వెల్లువలో ధర్మన్న 1969లో భార్య, పిల్లల్ని వదిలి అడవికి పోయాడని, ఇల్లందు, పాల్వంచ ప్రాంతాల్లో సాయుధ దళాలలో పనిచేశాడని, ఆయన జీవిత సహచరి సీతక్క కూడా 1972 ప్రాంతంలో అడవికిపోయి, రహస్య జీవితాన్ని కొనసాగించిందని, 2021 జనవరిలో ధర్మన్న పోలీస్ బూటకపు ఎన్ కౌంటర్లో అమరుడైనారని, బ్రాహ్మణ పల్లె లో మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, 85 సంవత్సరాల కు పైగా అడవిలో దళ సభ్యురాలుగా, నాయకురాలుగా పనిచేసి, డివిజన్, జిల్లా పార్టీ నాయకురాలు ఎదిగి 89 సంవత్సరాల వయస్సులో సీతక్క అమరురాలైనదని, వారిరువురి విప్లవ జీవితాలు ప్రజలకు, సమాజానికి, విప్లవోద్యమానికి ఆదర్శవంతమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శనివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో ఎంఎస్పీ క్యాంపు లోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధురాలు, ఆదివాసుల ఆత్మబంధువు సీతక్క సంతాప సభ నుజిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి గా హాజరైన పోటురంగారావుప్రసంగిస్తూ, సీతక్క ధర్మన్నల కుమారుడు కృష్ణ మూడు సంవత్సరాల వయస్సులో, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలు బంధువుల దగ్గర పెరిగారని, వారు ఎన్నో కష్ట నష్టాలు పెరిగి పెద్దవారయ్యారని ఆయన అన్నారు. కామ్రేడ్ సీతక్క ధర్మల జీవితం ఆదర్శవంతమైనదని, తన కూతుర్ని కూడా పార్టీ నాయకురాలుగా తీర్చిదిద్దారని, కె. కల్పన మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకురాలని, ఆమె సహచరుడు కచ్చెల రంగారెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా, కేంద్ర కమిటీ నాయకులుగా ఉన్నారని, సీతక్క కుమారుడు కృష్ణ పార్టీ సభ్యుడిగా ఉన్నారని, కుటుంబాన్ని పార్టీ నీడన నిలబెట్టిన గొప్ప విప్లవ సాంప్రదాయం కలిగిన కుటుంబమని ఆయన కొనియాడారు. సీతక్క ఆదివాసులను ఉద్యమ పదంలోకి, సాంస్కృతిక చైతన్యలోకి నడిపిన విప్లవ నాయకురాలని, జీవితాంతం పార్టీ జెండా నీడనే ఉంటూ, ఉద్యమాల స్ఫూర్తితో జీవిస్తూ అమరురాలైనదని ఆయన అన్నారు. ఆదివాసులపై ఫారెస్ట్ అధికారులతో పోరాటాలు నిర్వహించిందని, వెదురు కూలీలతో వెదురు బొంగు కార్మికుల వేతనం పెరగటానికి సమ్మెలు చేయించిందని అన్నారు. ఎన్నో ప్రజా పోరాటాలలో పాల్గొంటూనే సీతక్క ముఖ్యంగా, ఆదివాసి మహిళల జీవితాలలో సాంస్కృతిక చైతన్య కోసం కృషిచేసిందని ఆయన అన్నారు. ప్రధాని మోడీ విప్లవకారులను దిమాగీ నక్సల్స్ని అనాగరికంగా, ప్రజాస్వామికంగా, నియంతలాగా, వింత వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు వ్యతిరేకిస్తూ పోరాడాలని ఆయన అన్నారు. కేంద్రంలో పుష్కరకాలం పరిపాలన చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన మోడీ, దేశ సంపదను అధాని, అంబానీ, విదేశీ సామ్రాజ్యవాదులకు దోచిపెడుతూ, ప్రజా సమస్యలను పక్కదారులు పట్టించడానికి అరాచకం పద్ధతులలో కించపరుస్తూ మాట్లాడటం మోడీనే పెద్ద దేశద్రోహియని ఆయన విమర్శించారు. మోడీ పరిపాలనలో మునిపెన్నడూ లేనివిధంగా అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, పరీక్ష పేపర్ల లీకేజీలు ఘోరంగా జరుగుతున్నాయని సూత్రధారులను, పాత్రధారులను ప్రభుత్వమే దాచిపెడుతుందని, వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఢిల్లీ, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో జన్ జడ్ ఉద్యమకారులు మోడీ ప్రజా వ్యతిరేక పరిపాలనను చాటి చెప్పినారని వారి మీద తప్పుడు కేసులు పెట్టి జైల్లల్లో నొక్కటం, తల్లిదండ్రులను వేధించటం ప్రజాస్వామ్య వ్యతిరేకమైన పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల. రంగారెడ్డి మాట్లాడుతూ, సీతక్క తన జీవితాంతం నిస్వార్ధంగా, ఆదివాసుల కోసం, కొండరెడ్ల కోసం, పేద ప్రజల కోసం వారి మీద జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా తను, తన భర్తతోపాటు ఎన్నో విలువైన పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి మహిళపై జరుగుతున్న అఘాయిత్యాలు, భూఆ క్రమనలకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిర్వహించిందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో 1000 రోజుల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏవి కూడా నెరవేర్చకుండా మాటలకే పరిమితమైన రేవంత్ రెడ్డి పరిపాలనలో విఫలమైనారని విమర్శించారు. రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, రైతులు పంటలు వేయక వేసిన పంటలు ఎండిపోయి తీవ్రమైన ఇబ్బందులలో ఉంటే, మాటల గారడీలు చేస్తూ రోజులు గడుపుతున్నారని, అవే వేయి రోజుల పరిపాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఉపయోగించే నిత్యవసర సరుకుల ధరలు 50 శాతం అధికంగా పెంచి ఇప్పటికే అనేక భారాలతో కుంగిపోతున్న పేద ప్రజల పైన మరిన్ని భారాల మోపి అదో పాతాళానికి వెళుతున్నారని ఇది దారుణమైన విధానమని ఆయన విమర్శించారు. సీతక్కకు సంతాప సభలో హాజరైన పార్టీ శ్రేణులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, జోహార్లు అర్పించారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకురాలు, సీతక్క కూతురు కే కల్పన, కుమారుడు గంగసాని కృష్ణ, మరియు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. ఈ సంతాప సభకు జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య అధ్యక్షత ఊహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జి. రామయ్య, ఆవుల అశోక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శివలింగం, బందెల వెంకయ్య, జిల్లా నాయకులు టీ ఝాన్సీ మలీదు నాగేశ్వరరావు, కే శ్రీనివాస్, ఎస్. కె లాల్మియా, గంటా శ్రీనివాసరావు, పి శోభ, బి లాజరు, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర

పెనుబల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



మండల పరిధిలోని రామచంద్ర రావు బంజర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అభిమాని కంచు నరసింహారావు వెడ్స్ దివ్య వివాహానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామశేఖ అధ్యక్షులు చంటి మరకాల, సీనియర్ నాయకులు యలమర్తి శ్రీనివాసరావు ,వైస్ సర్పంచ్ యలమర్తి రాంబాబు, యూత్ నాయకులు మరకాల వెంకీ, ఇమ్మడి వెంకటేశ్వరావు, ఎంపీ చౌదరి, తడికమల్ల జయరావు, పరిగడుపు రాములు, మరకాల మధు, కాంతారావు సింగిశాల, మరకాల తేజ తదితరులు పాల్గోన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర

పెనుబల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:మ్తండల పరిధిలోని సూరయ్యబంజర తండాలో నూతనంగా నిర్మించిన 20 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ, రామాలయంలోని ద్వారపాలకుల పునప్రతిష్ట కార్యక్రమం నందు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు సండ్రకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సండ్రను శాలువాతో సత్కరించారు. ఉప సర్పంచ్ మూడు వాసు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ మురళి, ధర్మసోథ్ కృష్ణ, మూడు భాష, వెంకటేశ్వర రావు, రాము, నల్లమోతు వెంకటేశ్వరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, గామయ్య తడికమళ్ల శేఖర్, మోరంపూడి రామారావు, మోరంపూడి. వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల నాయకత్వానికి కేటీఆర్ అభినందనలు

**భవిష్యత్ అధికారం మనదేనంటూ నాయకత్వానికి భరోసా**

పెనుబల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్ధ

కాంగ్రెస్ 1000 రోజుల పాలనా వైఫల్యాలపై రోజుకో తీరున నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దిశానిర్దేశంతో నిరసన కార్యక్రమాలు చేస్తున్నందుకు మండల నాయకత్వాన్ని రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు, లక్కినేని అలేఖ్య వినీల్, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు మందడపు అశోక్కుమార్ లకు వేర్వేరుగా కేటీఆర్ ఫోన్ చేసి మండల నాయకత్వానికి కూడా తన అభినందనలు తెలపాలని ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ పిలుపుతో ఈనెల 2 నుంచి 8వ తేదీవరకు 1000 రోజుల కాంగ్రెస్ పాలన, 420 హామీల అమలుకు సంబంధించి నిరసన కార్యక్రమాలు చేయాలని చెప్పడంతో స్థానిక మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు అందరూ ఒకతాటిపై నిలబడి నిరసనలు చేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడం గొప్ప విషయమన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులతో శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన నిరసన ర్యాలీ విజయవంతం కావడానికి మీ అందరి కృషి గొప్పదని కేటీఆర్ వారిని అభినందనలతో ముంచెత్తారు. ఇదే చొరవతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజలపక్షానే ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో అందరూ సమిష్టిగా కృషిచేయాలన్నారు.

## శాంతినగర్ లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు

కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త



శాంతినగర్ లోని చాలా కాలంగా పెండింగ్ లో వున్న సిసి రోడ్లు, డ్రైనేజీ ల పనులు ప్రారంభం అయ్యాయి. కంచెపోగు బజారు లో పెండింగ్ లో వున్న డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ దగ్గర గల సిసి రోడ్, కలాలివాడ స్కూల్ వెనుక ఉన్న సిసి రోడ్, పాయపూర్ బజార్ లో గల సిసి రోడ్, తిరుమల నగర్ లో పెండింగ్ లో వున్న సిసి రోడ్ ల నిర్మాణాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ రాధా వీరస్వామి , మాజీ ఎంపిటిసి కొండూరు కిరణ్ కుమార్, నాయకులు కనకపూడి జయరాజు, తెల్లూరి భాస్కర్ రావు , ఖమ్మంపాటి బాబురావు, నడ్డి వెంకటేశ్వర్లు , గుట్టయ, వెంకటేశ్వర్లు, , వీరేందర్, బంకా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలకు చాపలు, దుప్పట్లు , వృద్ధులకు చీరలు పంపిణీ

కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త



చంద్రు పట్ల పంచాయతీ పరిధిలోని మదర్ తెరిసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చంద్రుపట్ల గ్రామ పంచాయతీ పరిధి లోని ఆరు అంగన్వాడీ సెంటర్లకు ఫౌండర్ వేము బాబురావు అంగన్వాడీ కేంద్రాలకు చాపలు, దుప్పట్లు మరియు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ను స్మరించుకుంటూ ఆమె సేవలను కొనియాడారు అదే విధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపోజత్సవం సందర్భంగా టీచర్స్ అందరూ కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాతా, టీచర్స్ జ్యోతి, పద్మ, యశోద, మంగ మణి, కృష్ణ వేణీ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై సత్తుపల్లిలో బీఆర్ఎస్ ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో యువత, విద్యార్థుల భవిష్యత్తునుమార్చుతామని యూత్ డిక్లరేషన్ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతీవ్రంగావిమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై పోరుబాట, లో భాగంగా సత్తుపల్లిలో శనివారంవిద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి భారీ నిరసనర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్బీ గెస్ట్హౌస్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ర్యాలీలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ100 రోజుల్లో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయినా ఆ హామీని నెరవేర్చలేదనివిమర్శించారు. నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, విద్యా భరోసా కార్డులు వంటి హామీల పరిస్థితి ఏమిటని సండ్ర ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని, గురుకుల విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తోందని సండ్ర ఆరోపించారు. జిల్లాకో యూపీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్, టీఎస్పీఎస్సీ ప్రక్షాళన, పోటీ పరీక్షల దరఖాస్తు రుసుముల మినహాయింపు వంటి హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్లోని ప్రతి అంశంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని, యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా వెంటనే హామీలను అమలు చేయా లని, లేదంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని సండ్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, బిఆర్ఎస్ నాయకులు ఎస్ హరికృష్ణ రెడ్డి, వల్లభనేని పవన్, వీరపనేని బాబి, ఎస్.కె రఫీ, మల్లూరు అంకమ్మరాజు, అనిల్, రఘు, షేక్ చాంద్ పాషా, తదితర పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.




# రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన

## రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహ

## ఆత్మ ఆధ్వర్యంలో ఆర్పీఎల్ శిక్షణా కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త




రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఆర్పీఎల్ శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదికతో పాటు సారపాక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే పద్ధతులు, పంటలను ఆశించే చీడపీడల నివారణ, సేంద్రీయ ఎరువుల వినియోగం, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. అలాగే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయానికి సంబంధించిన తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, బూర్గంపహాడ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి భరత్, సర్పంచ్ నాగరాజు, ఆత్మ కమిటీ సభ్యులు యారం లక్ష్మారెడ్డి, నరసింహారావు, దివ్య, శారద ,ఎల్కె రెడ్డి,ఏడి తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఏఈఓలు పవన్ ,వైష్ణవి, శృతి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇరవెండిలో గర్భిణీలకు ఘనంగా శ్రీమంతాలు

## ఐటీసీ-ఐజీఓ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో ఐటీసీ-ఐజీఓ సంస్థల ఆధ్వర్యంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంతో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మొరంపల్లి బంజారా పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, చీరలు, పండ్లు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం గర్భిణీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, తల్లీబిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్వీ వెంకటనర్సమ్మ, హెచ్ఏ వెంకట్, ఐజీఓ కుసుమ, ఎంఎల్హెచ్పీ జ్యోతి, ఏఎన్ఎంలు నాగదేవి, సుజాత, ఐజీఓ సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలనపై కాంగ్రెస్ కుటుంబ సభ్యుల సమావేశం

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి

బూర్గంపహాడ్,ప్రభాత వార్త:



తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ కుటుంబ సభ్యుల సమావేశం నిర్వహించారు. మండలంలోని లక్ష్మీ ్మపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఎగ్ ట్రేస్ కంపెనీ ఆవరణలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెలా వడ్డీలు చెల్లిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలపై ప్రశ్నలుగత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ భజన సతీష్‌కుమార్, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, కృష్ణసాగర్ సర్పంచ్ తాటివాణి, మొరంపల్లి బంజర సర్పంచ్ బొర్రా సుభద్ర, పినపాక పట్టినగర్ సర్పంచ్ బానోత్ పద్మ, వేపలగడ్డ సర్పంచ్ బొల్లి నిరోషా, ముసలమడుగు సర్పంచ్ పూనెం సురేంద్ర, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇంగువ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి వారాల వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, దిశా కమిటీ సభ్యుడు బానోత్ మురళీకృష్ణ, జిల్లా మైనారిటీ నాయకుడు పటాన్ మహమూద్‌ఖాన్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల హరీష్, సోషల్ మీడియా దునుకు రాము, ఆత్మ కమిటీ డైరెక్టర్ బోడ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి మేవా అండ

## వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థికసాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ అండగా నిలిచింది. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతే గ్రామానికి చెందిన ఎస్.కె. జాకీరా బేగం కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం మేవా కమిటీ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. జాకీరా బేగం క్యాన్సర్‌తో బాధపడుతుండగా, ఆమె భర్త ఎస్.కె. పాషా రోడ్డు ప్రమాదానికి గురై ఎడమ కాలుకు రాడ్ వేయించుకుని చికిత్స పొందుతున్నారు. కూలి పనులపై ఆధారపడి జీవించే ఈ కుటుంబానికి ఒకవైపు వైద్య ఖర్చులు, మరోవైపు కుటుంబ పోషణ భారంగా మారింది. పరిస్థితిని గుర్తించిన మేవా కమిటీ సభ్యులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మేవా ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్తులోనూ అవసరమైన వారికి సంస్థ తరఫున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. జాకీరా బేగం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మేవా అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శి జహీర్ భాషా, సోహెల్ పాషా, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

చర్ల,సెప్టెంబర్ 5( ప్రభాతవార్త )



రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ జి. వర్మరాజు వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.ఎల్. నరసింహారావు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు అనంతరంవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను, సమాజంలోఉపాధ్యాయుల పాత్రను వివరించారు. పదవ తరగతి విద్యార్థులు తమ ఉపాధ్యాయులందరినీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, వారి పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి.యన్. కుమార్ డాక్టర్ ప్రతిభ పాఠశాల డైరెక్టర్ శాస్త్రి ఉపాధ్యాయులకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పద్మశాలి సంఘం చేయూబొల్లె దీపిక వైద్యానికి నగదు అందజేత

చర్ల ,సెప్టెంబర్ 5 ( ప్రభాతవార్త )



గణేష్ నగర్ కి చెందిన బొల్లె సందీప్ భార్య బొల్లె దీపిక (23) ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే కావడంతో విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘ సభ్యులు ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 41 వేల రూపాయల నగదును శనివారం సంఘ పెద్దలు శెట్టి సాంబశివరావు చేతుల మీదుగా బొల్లి సందీప్ కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా సంఘ కార్యవర్గ సభ్యులు లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ఎవరు ఎక్కడ ఏ సందర్భంలో కష్టాల్లో ఉన్నా ఒక్క మాట సంఘ పెద్దలకు తెలియజేసిన ఆదుకోవడానికి సభ్యులు ఆదుకోవడానికి ఎల్లప్పుడూ ముందుంటారని.., ఇదే స్ఫూర్తితో సహాయం తీసుకున్న ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి కష్టాల్లో ఉన్న ఇతరులకు సహాయం జరిగితే ఇకముందు ఎవరూ కూడా బాధల్లో ఉండరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ని కృష్ణ మోహన్ చింతా నాగుబాబు దొడ్డి తాతారావు బండారు భరణి దొడ్డి సూరిబాబు వలస లింగమూర్తి ఇర్పవల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 5)

దుమ్ముగూడెం మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పి భాస్కర్ రెడ్డి (35) అనే వ్యక్తి పురుగుమందు సేవించి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు గత కొంతకాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయి దీంతో మనస్థాపానికి గురైన భాస్కర్ రెడ్డి ఇంట్లో పురుగుమందు సేవించి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు అతన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గొమ్మూరు కాలనీలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఉట్టి కొట్టే కార్యక్రమం..**

**బైక్ ర్యాలీతో అలరించిన యువత**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని గొమ్మూరు కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కాలనీలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అంతకు ముందు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో యువకులు బైక్ ర్యాలీలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. శ్రీకృష్ణుడి నామస్మరణలు, భక్తి గీతాలతో గొమ్మూరు కాలనీ మార్మోగింది. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య కేసులో నిందితుడు అరెస్ట్

**-మహబూబాబాద్ టౌన్ ఇంచార్జ్ సీఐ వి.అంజలి**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్5,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ పేరుతో ప్రేమిస్తున్నానని నమ్మించి తనను మోసం చేసి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుని ప్రేమించిన అమ్మాయి చావుకి కారణమైన కేసులో వార్డు ఆఫీసర్ నిందితుడైన తేజావత్ శ్యామ్‌ను అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇంచార్జ్ సీఐ అంజలి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం నిందితుడైన శ్యామ్ మృతురాలిని ప్రేమిస్తున్నాను అని చెప్పి పెళ్లిచేసుకోకుండా మోసంచేసి మరో మహిళను వివాహం చేసుకోవడం వల్ల మృతురాలు మనస్థాపానికి గురై గత నెల 17వ తేదిన తన ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడిన విషయం విధితమే. ఈ ఘటన జరిగినప్పటి నుండి నిందితుడు పరారీలో ఉండగా నిందితుడిని త్వరితగతిన పట్టుకునేందుకు జిల్లా ఎస్పీ శబరీష్ సూచనల మేరకు మహబూబాబాద్ డీఎస్పీ నంబూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం దర్యాప్తు చేపట్టి, అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని విశ్లేషించి శనివారం నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన టౌన్ సీఐ వి.అంజలి, సిసిఎస్ సీఐ బి.హతిరామ్, కురవి ఎస్సై సతీష్,సిసిఎస్ ఎస్సై తాహెర్ బాబా,టౌన్ ఎస్సైలు గడ్డం ఉమ,సూరయ్య,శ్రీనివాస్ రావు,గౌతమ్,శ్రీకాంత్,లక్ష్మణ్,నరేష్,ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ,డీఎస్పీలు అభినందించారు.

## ముత్యాలమ్మ బోనాలకి ఏర్పాట్లు పూర్తి

బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్5:

బయ్యారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకోవాలని శనివారం బయ్యారం, జగ్గుతండా సర్పంచ్లు గుగులోత్ శాంతి కిషన్ నాయక్,బొల్లి జయంతి వెంకటకృష్ణ ముత్యాలమ్మ గుడిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాట్లపై ఆరా తీశారు. బోనాల పండుగకు మౌలిక వసతులు,లైట్లు ఏర్పాట్లు చేయాలని పంచాయతీ శాఖ అధికారులకు సర్పంచులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండా మధుకర్ రెడ్డి,రేలా ఆగిరెడ్డి,పెద్దినేని వెంకటేశ్వరరావు,తగిర సత్తిరెడ్డి,వెంకట్ రెడ్డి, కాండపులలింగయ్య, కొండ్రెడ్డి సోమిరెడ్డి,కంబాల ముసలయ్య,ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,ఎట్టి సరీత,శీలం సరోజన,ప్రమోద్ రెడ్డి,రంజిత్, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,బొల్లి వెంకటకృష్ణ,నందగిరి భద్రయ్య,ఆకునూరి సూర్యనారాయణ,తునికిపాటి నాగేందర్,ఏనుగుల వంశీ,తుపాకుల సతీష్,పందిరి విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన వెయ్యి రోజుల విజయోత్సవ ర్యాలీ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి అయిన సందర్భంగా జిల్లా డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమామురళినాయక్ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, పేదలు,మహిళలు,యువతతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి మహిళలకు ఉచిత బస్సు గానీ రేషన్ కార్డు,500కు గ్యాస్,ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయలతో నిరుపేదలకు అందిస్తుందన్నారు. వెయ్యి రోజులు కేవలం ఒక మైలురాయి కాదని ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన ప్రజా పాలనకు నిదర్శనం అని ఎమ్మెల్యే మురళినాయక్ పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి, సీనియర్ నాయకులు ఎం.డి అరుణ్, గుగులోతు వెంకట్‌నాయక్, చిదిరాల జ్ఞానేశ్వర్, విజయలక్ష్మి,అన్ని మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంత హిందీ పండిట్ ఫాతిమా జోహరబేగంకు ఘన సన్మానం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్5,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపుజోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విశ్రాంత హింది ఉపాధ్యాయురాలు ఫాతిమా జోహరబేగంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ గురువు మనుషులను తీర్చిదిద్దే మహోన్నత నిర్మాణకర్త అని కొనియాడారు. సాధారణ గురువు పాఠం చెబుతాడు,మంచి గురువు వివరిస్తాడు, ఉన్నత గురువు చేసి చూపిస్తాడు,కానీ మహోన్నత గురువు మాత్రమే శిష్యుడిలోని అంతర్గత ప్రతిభను తట్టిలేపి, జీవితాన్ని స్వయంగా మలచుకునేలా ప్రేరేపిస్తాడు అని వివరించారు. గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, ఉపాధ్యక్షులు అంబటి రవీందర్, జాతీయ బీసీ సంక్షేమసంఘం ఉపాధ్యక్షులు టి.మురళీధర స్వామి పాల్గొన్నారు.

## నేడు ఆయిల్‌ఫామ్ ఫార్మర్స్ అసోసియేషన్ జనరల్ బాడి సమావేశం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఆయిల్ పామ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రథమ జనరల్ బాడీ సమావేశం నేడు జిల్లా కేంద్రంలోని ఆర్తిరెడ్డి గార్డెన్స్ ఇల్లందు రోడ్డులో నిర్వహిస్తున్నట్లు వల్లూరి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్టులు డా.రామచంద్రుడు,డా. ఆర్.ఉమారెడ్డి, డిహెచ్ఎస్ఓ మరియన్న, డిఏఓ విజయచంద్ర,జిల్లా ఆయిల్‌ఫెడ్ ఇంచార్జ్ దయాకర్,వ్యవసాయ నిపుణులు దొడ్డ సాంబారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిలీప్ కుమార్, సైంటిస్ట్ డా.ప్రశాంత్,జోనల్ మేనేజర్ భవాని ప్రసాద్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులు, సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.